


అర్జున్ సమాచారం
PRGI NO: TGTEL/25/A5314
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




నల్లగొండ | హైదరాబాద్ | రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | బుధవారం 17, జూన్ 2026 | సంపుటి :1 సంచిక : 170 | పేజీలు : 8 , వెల.2.00

# బోనస్ ఇచ్చే 7 రకాల సన్న వడ్లు అందుబాటులో ఉంచాలి



- ధాన్యం దిగుబడిపైన సంపూర్ణ అవగాహన ఉండాలి
- రైతు వేదికలో విత్తనాలు అందుబాటులో ఉంచాలి
- సన్నవడ్లు పండించే రైతుల డేటా సేకరించాలి
- పైలెట్ ప్రాజెక్ట్‌ను మరింతగా వినియోగించుకోవాలి
- వ్యవసాయ శాఖలో సాంకేతికతను మరింత పెంచుకోవాలి..
- ఏఐని మరింతగా వినియోగించాలి..
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ధాన్యం దిగుబడిపైన వ్యవసాయ శాఖకు సంపూర్ణ అవగాహన ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. రైతు వేదికలో విత్తనాలు అందుబాటులో ఉంచాలని మార్గనిర్దేశం చేశారు. సన్నవడ్లు పండించే రైతుల డేటా సేకరించాలని ఆదేశించారు. ఈరోజు(మంగళవారం) హైదరాబాద్ ఎంసీఆర్‌హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో వ్యవసాయ శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు.


వార్త 2లో



## ఆధార్ కార్డు దుర్వినియోగంపై పిటిషన్.. కేంద్రం, రాష్ట్రాలకు సుప్రీం కోర్టు నోటీసులు

ఆధార్ కార్డుల దుర్వినియోగంపై దాఖలైన ఒక పిటిషన్‌పై సుప్రీం కోర్టు తాజాగా విచారణ చేపట్టింది. ఆధార్‌ను కేవలం ఐడీ ప్రూఫ్‌గా పరిగణించాలంటూ దాఖలైన పిటిషన్‌పై స్పందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. అశ్వినీ కుమార్ అనే న్యాయవాది ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఆధార్ కార్డు కేవలం ఐడీ ప్రూఫ్‌గా మాత్రమే వినియోగమయ్యేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎన్నికల సంఘానికి మార్గదర్శకాలు జారీ చేయాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించారు.

2



## టెలిగ్రామ్‌పై నిషేధం నిరర్థకం.. సైబర్ సెక్యూరిటీ రీసెర్చర్ నిసర్గ అధికారి

నీట్ పరీక్ష ముగిసేవరకూ టెలిగ్రామ్‌ను ఎవరూ వినియోగించకుండా కేంద్ర ప్రభుత్వం తాత్కాలిక నిషేధం విధించింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) సూచనల మేరకు పేపర్ లీక్ రిస్క్‌ను తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ చర్యతో ప్రయోజనం ఉండదని సైబర్ సెక్యూరిటీ పరిశోధకుడు నిసర్గ అధికారి ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు. సీబీఎస్ఈ ప్రశ్నపత్రాల మూల్యాంకనానికి ఉద్దేశించిన ఓఎస్ఎమ్ పోర్టల్‌లో భద్రతా లోపాలను గుర్తించిన నిసర్గ సంచలనానికి తెరతీసిన విషయం తెలిసిందే.

2



## రాహుల్ ఓ పెద్ద జోక్, రాజకీయ పరిపక్వత లేదు.. డీఎంకే విమర్శల దాడి

లోక్‌సభలో విపక్ష నేత, తమిళనాడులో తమ మాజీ భాగస్వామి రాహుల్ గాంధీ పై డీఎంకే (ఐవీఖ) ఘాటు వ్యాఖ్యలు చేసింది. రాహుల్ గాంధీ ఒక పెద్ద జోక్ అంటూ విమర్శించింది. విపక్షాల ఐక్యతను ఆయన దెబ్బతీశారని ఆరోపించింది. అటు ఇండియా కూటమిలో, ఇటు తమిళనాడులో కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రవర్తనను ప్రశ్నించింది. తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల అనంతరం డీఎంకేతో పొత్తుకు కాంగ్రెస్ పార్టీ ఉద్వాసన చెప్పి విజయ్ సారథ్యంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే)కు మద్దతు తెలపడంపై డీఎంకే ఐటీ విభాగం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో విమర్శలు గుప్పించింది.

2

### నాకు సీఎం రేవంత్‌రెడ్డి

## సర్టిఫికెట్ అవసరం లేదు: కిషన్ రెడ్డి



తెలంగాణ అభివృద్ధిపై తమకు చిత్తశుద్ధి ఉందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మెట్రో అంశంలో బీజేపీపై బురదజల్లుతున్నారంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కిషన్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-1కు కేంద్రం రూ.1250 కోట్లు ఇచ్చిందని గుర్తు చేశారు. దేశంలో మెట్రో రైలు ఫేజ్ 2, 3లకు ఎలా సహకరిస్తున్నామో.. హైదరాబాద్‌కూ అలాగే కేంద్రం సహకరిస్తుందని తెలిపారు

2



2

## భవానీపూర్ ఫలితాలపై హైకోర్టులో మమతా బెనర్జీ పిటిషన్

### తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి

## ఉన్నాం: కేంద్ర మంత్రి బండి సంజయ్



తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మెట్రో ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన అవసరం కిషన్ రెడ్డికి లేదన్నారు. అర్థంలేని ఆరోపణలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ సర్టిఫికెట్ తమకు అవసరం లేదని వ్యాఖ్యానించారు. 'సర్' విషయంలో కాంగ్రెస్ గందరగోళం చేస్తోందని మండిపడ్డారు. బంగ్లాదేశ్ వాళ్లకు ఓటు ఇవ్వాలా అని ప్రశ్నించారు. ఇతర దేశాల వారి ఓట్లను తొలగించాలని కాంగ్రెస్ ఎందుకు డిమాండ్ చేయడం లేదని కేంద్ర మంత్రి నిలదీశారు.

వార్త 2లో

### హైదరాబాద్‌లో భారీ

## అగ్నిప్రమాదం..

### ఒక్కసారిగా మంటలు వ్యాపించి..

హైదరాబాద్,

హైదరాబాద్‌లోని మూసాపేట్ గూడ్స్ షెడ్ ప్రాంతంలో ఈరోజు (మంగళవారం) భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఎలక్ట్రానిక్ వాహనాలు నిల్వ చేసే గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గోదాం మొత్తం దట్టమైన పొగతో కమ్ముకుపోగా, మంటలు భారీగా ఎగసిపడుతున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.మంటలను అదుపులోకి తీసుకురావడానికి ఫైర్ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ గోదాంలో ఎలక్ట్రానిక్ వాహనాలు నిల్వ ఉండటంతో మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. ఈ ప్రమాదానికి గల కారణాలపై అధికారులు



ఆరా తీస్తున్నారు. అయితే గోదాంలో ఉన్న సామగ్రికి భారీగా నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.



2

### పలు ప్రాంతాల్లో ఏకకాలంలో

## దాడులు.. ఈగల్ ఫోర్స్ అదుపులో 19 మంది

2

## ల్యాండ్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ నరహరి ఇంట్లో ఏసీబీ సోదాలు.. భారీగా అక్రమాస్తుల గుర్తింపు



హైదరాబాద్‌లో మరోసారి ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ల్యాండ్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ మల్టీజోన్-2 కొంకరి నరహరి ఇంట్లో అధికారులు తనిఖీలు చేశారు. ఆయన కార్యాలయాలు, బంధువుల ఇళ్లల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో 13 చోట్ల సోదాలు జరుగుతున్నాయి. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. చార్మినార్‌తో సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు జరుగుతున్నాయి.సోదాల్లో భాగంగా భారీగా అక్రమాస్తులను ఏసీబీ అధికారులు గుర్తించారు.

# ఆధార్ కార్డు దుర్వినియోగంపై పిటిషన్.. కేంద్రం, రాష్ట్రాలకు సుప్రీం కోర్టు నోటీసులు

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఆధార్ కార్డుల దుర్వినియోగంపై దాఖలైన ఒక పిటిషన్‌పై సుప్రీం కోర్టు తాజాగా విచారణ చేపట్టింది. ఆధార్‌ను కేవలం ఐడీ ప్రూఫ్‌గా పరిగణించాలంటూ దాఖలైన పిటిషన్‌పై స్పందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. అశ్వినీ కుమార్ అనే న్యాయవాది ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఆధార్ కార్డు కేవలం ఐడీ ప్రూఫ్‌గా మాత్రమే వినియోగమయ్యేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎన్నికల సంఘానికి మార్గదర్శకాలు జారీ చేయాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. పౌరసత్వం, స్థానికత, నివాస ధ్రువీకరణ పత్రంగా ఆధార్ వినియోగం కాకుండా స్పష్టమైన మార్గదర్శకాలు ఉండాలని అభ్యర్థించారు. కొత్త ఓటర్ రిజిస్ట్రేషన్ దరఖాస్తులో డేట్ ఆఫ్ బర్త్‌కు ధ్రువీకరణగా ఆధార్ వినియోగం ఆధార్ చట్టంలోని సెక్షన్ 9 ప్రకారం చెల్లదని అన్నారు.ఆధార్ కార్డు పౌరసత్వానికి ప్రూఫ్ కాదని స్పష్టమైన మార్గదర్శకాలు ఉప్పటికీ దుర్వినియోగం అవుతోందని అన్నారు. వయసు ధ్రువీకరణ, పౌరసత్వం, స్థానికత, స్కూలు అడ్మిషన్లు, ఆస్తుల కొనుగోళ్లు, బర్త్ సర్టిఫికేట్‌కు దరఖాస్తు వంటి సందర్భాల్లో ఆధార్ దుర్వినియోగం అవుతోందని ఆరోపించారు. దీనికి తోడుకు కొత్త ఓటర్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ఫార్మ్–6లో కూడా పుట్టిన రోజు ధ్రువీకరణ, నివాసధ్రువీకరణ పత్రంగా దుర్వినియోగం అవుతోందని అన్నారు. కాబట్టి, ఆధార్‌ను కేవలం ఐడీ ప్రూఫ్‌గా పేర్కొంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలంటూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

# టెలిగ్రామ్‌పై నిషేధం నిరర్థకం.. సైబర్ సెక్యూరిటీ రీసెర్చర్ నిసర్గ అధికారి

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

నీట్ పరీక్ష ముగిసేవరకూ టెలిగ్రామ్‌ను ఎవరూ వినియోగించకుండా కేంద్ర ప్రభుత్వం తాత్కాలిక నిషేధం విధించింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) సూచనల మేరకు పేపర్ లీక్ రిస్క్‌ను తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ చర్యతో ప్రయోజనం ఉండదని సైబర్ సెక్యూరిటీ పరిశోధకుడు నిసర్గ అధికారి ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు. సీబీఎస్ఈ ప్రశ్నపత్రాల మూల్యాంకనానికి ఉద్దేశించిన ఓఎస్ఎమ్ పోర్టల్‌లో భద్రతా లోపాలను గుర్తించిన నిసర్గ సంచలనానికి తెరతీసిన విషయం తెలిసిందే. నిసర్గ ప్రతిభను గుర్తిస్తూ ఐఐటీ కాన్పూర్ అతడికి సీఐ3హబ్‌లో పరిశోధకుడిగా ఛాన్స్ కూడా ఇచ్చింది.టెలిగ్రామ్‌పై కేంద్రం తాత్కాలిక నిషేధం నేపథ్యంలో నిసర్గ ఎక్స్ వేదికగా స్పందించారు. పేపర్ లీక్‌లను అడ్డుకోలేని పరిస్థితి చివరకు టెలిగ్రామ్‌ను బ్యాన్ చేసే స్థితికి దారి తీసిందని వ్యాఖ్యానించారు. టెలిగ్రామ్‌పై నిషేధం అసాధ్యమని తేల్చి చెప్పారు. ప్రాక్సీలు, ఇతర సాధనాల ద్వారా ప్రభుత్వ నిషేధాలను అధిగమించే విధంగా టెలిగ్రామ్ నిర్మాణం జరిగిందని అన్నారు. ఈ నేపథ్యంలో అసలు టెలిగ్రామ్ లాంటి మెసేజింగ్ యాప్‌లపై నిషేధం సాధ్యమేనా? అన్న చర్చ మొదలైంది.

# రాహుల్ ఓ పెద్ద జోక్, రాజకీయ పరిపక్వత లేదు.. డీఎంకే విమర్శల దాడి

చెన్నై: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

లోక్‌సభలో విపక్ష నేత, తమిళనాడులో తమ మాజీ భాగస్వామి రాహుల్ గాంధీ పై డీఎంకే (ఐవీఖ) ఘాటు వ్యాఖ్యలు చేసింది. రాహుల్ గాంధీ ఒక పెద్ద జోక్ అంటూ విమర్శించింది. విపక్షాల ఐక్యతను ఆయన దెబ్బతీశారని ఆరోపించింది. అటు ఇండియా కూటమిలో, ఇటు తమిళనాడులో కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రవర్తనను ప్రశ్నించింది. తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల అనంతరం డీఎంకేతో పొత్తుకు కాంగ్రెస్ పార్టీ ఉద్వాసన చెప్పి విజయ్ సారథ్యంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే)కు మద్దతు తెలపడంపై డీఎంకే ఐటీ విభాగం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో విమర్శలు గుప్పించింది. 'రాజకీయ ఉనికి కోసం కాంగ్రెస్ పోరాడుతున్న సమయంలో మేము వారిని భుజంపై పెట్టుకుని మోసాం. కానీ కొత్త బొమ్మ రాగానే వారు మాకు హ్యాండ్ ఇచ్చి వెళ్లిపోయారు' అని రాసుకొచ్చింది. రాహుల్‌ను ఒక పెద్ద జోక్‌గా అభివర్ణించింది.

## విరుచుకుపడిన మురసోలి..

డీఎంకే అధికారిక పత్రిక 'మురసోలి' సైతం తమ సంపాదకీయంలో రాహుల్‌పై విరుచుకుపడింది. ఇటీవల జరిగిన ఇండియా కూటమి సమావేశంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, విపక్ష పార్టీల్లో చీలికలు తలెత్తడానికి ఆయనే కారకుడని ఆరోపించింది. విపక్షాల ఐక్యత గురించి ఉపన్యాసాలు ఇస్తూ పలు రాష్ట్రాల్లో విపక్షాల ఐక్యతను బలహీనపరుస్తున్నది ఎవరని రాహుల్‌ను నిలదీసింది. కేరళలో వామపక్షాలు సైతం రాహుల్‌పై ఇటీవల చేసిన విమర్శలను ప్రస్తావించింది. ఎన్నికల ప్రచారంలో పినరయి విజయన్‌ను అరెస్టు చేయాలని రాహుల్ డిమాండ్ చేయడం, బీజేపీతో ఎల్‌డీఎఫ్ రహస్య అవగాహన కుదుర్చుకుందని ఆరోపించడంపై కమ్యూనిస్టు నేతలు నిలదీయడాన్ని 'మురసోలి' పత్రిక తమ సంపాదకీయంలో గుర్తుచేసింది. ప్రత్యర్థి బీజేపీకి బదులుగా సొంత భాగస్వామ్య పార్టీలను విమర్శించడానికే రాహుల్ ఆసక్తి చూపారనే అభిప్రాయాలకు ఆయన చర్యలు తావిస్తున్నాయని పేర్కొంది. పలు రాష్ట్రాల్లో అధికారంలోకి రావడం కోసం ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల ప్రయోజనాలకు వ్యతిరేకంగా రాహుల్, కాంగ్రెస్ పదేపదే పనిచేస్తున్నట్టు ఆ సంపాదకీయం ఆరోపించింది. తమిళనాడులో కూటమి బ్యానర్‌పై పోటీ చేసి, సీట్లు గెలిచిన తర్వాత డీఎంకేను కాంగ్రెస్ వంచించిందని విమర్శించింది. కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం ఆమోదంతోనే టీవీకే సారథ్యంలోని ప్రభుత్వానికి మద్దతివ్వాలని కాంగ్రెస్ శాసనసభ్యులు నిర్ణయం తీసుకున్నారని తెలిపింది. రాహుల్ గాంధీ రాజకీయ అపరిపక్వత, నిలకడలేమి కారణంగానే ఇండియా కూటమిలో లుకలుకలు ఏర్పడ్డాయని తప్పుపట్టింది. కాగా, మురసోలి సంపాదకీయంపై కాంగ్రెస్ ఇంకా స్పందించలేదు. అయితే తమిళనాడులో ప్రజాతీర్పునకు అనుగుణంగానే కాంగ్రెస్ వ్యవహరించినట్టు ఆ పార్టీ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేశాయి.

# భవానీపూర్ ఫలితాలపై హైకోర్టులో మమతాబెనర్జీ పిటిషన్

కోల్‌కతా:

తృణమూల్ కాంగ్రెస్‌లో తలెత్తిన సంక్షోభం ఆ పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న తరుణంలో భవానీ పూర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఆ పార్టీ అధినేత్రి, మాజీ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ మంగళవారంనాడు సవాలు చేశారు. కోల్‌కతా హైకోర్టులో ఈమేరకు పిటిషన్ దాఖలు చేశారు. టీఎంసీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసిన అనంతరం మమతాబెనర్జీ హైకోర్టును ఆశ్రయించడం ఇది రెండోసారి.భవానీపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇటీవల పోటీ చేసిన మమతా బెనర్జీ అక్కడి నుంచి ఓటమిపాలయ్యారు. బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి చేతిలో 15,105 ఓట్ల తేడాతో ఓడిపోయారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను మే 4న ప్రకటించారు. బీజేపీ భారీ విజయం సాధించడంతో సువేందు అధికారి కొత్త ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు.

# బోనస్ ఇచ్చే 7 రకాల సన్న వడ్లు అందుబాటులో ఉంచాలి

### ధాన్యం దిగుబడిపైన సంపూర్ణ అవగాహన ఉండాలి

### రైతు వేదికలో విత్తనాలు అందుబాటులో ఉంచాలి

### సన్నవడ్లు పండించే రైతుల డేటా సేకరించాలి

### పైలెట్ ప్రాజెక్ట్‌ను మరింతగా వినియోగించుకోవాలి

### వ్యవసాయ శాఖలో సాంకేతికతను మరింత పెంచుకోవాలి..

### ఏఐని మరింతగా వినియోగించాలి..

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ధాన్యం దిగుబడిపైన వ్యవసాయ శాఖకు సంపూర్ణ అవగాహన ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. రైతు వేదికలో విత్తనాలు అందుబాటులో ఉంచాలని మార్గనిర్దేశం చేశారు. సన్నవడ్లు పండించే రైతుల డేటా సేకరించాలని ఆదేశించారు. ఈరోజు(మంగళవారం)



హైదరాబాద్ ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో వ్యవసాయ శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. బోనస్ ఇచ్చే 7 రకాల సన్న వడ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 7 రకాల సన్న వడ్లను సబ్సిడీపైన ఇవ్వాలని మార్గనిర్దేశం చేశారు. భద్రాద్రి కొత్తగూడం దమ్మపేట మండలంలో ప్రారంభించిన పైలెట్ ప్రాజెక్ట్‌ను మరింతగా వినియోగించుకోవాలని సూచించారు.

## వ్యవసాయ శాఖలో సాంకేతికతను మరింత పెంచుకోవాలి..

వ్యవసాయ శాఖలో సాంకేతికతను మరింతగా పెంచుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఏఐని మరింతగా వినియోగించాలని నిర్దేశించారు. అగ్రికల్చర్ యూనివర్సిటీని నోడల్ ఏజెన్సీగా పెట్టుకొని సాంకేతికతను పెంచుకోవాలని సూచించారు. సీడ్స్ నుంచి కొనుగోలు వరకు వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్, అగ్రికల్చర్ యూనివర్సిటీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మార్క్‌ఫెడ్ నష్టాలను తగ్గించుకునే ప్రయత్నాలు చేయాలని పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్‌ను బలోపేతం చేసుకోవాలని తెలిపారు. అన్ని వ్యవసాయ మందులకు సంబంధించి ఓ యాప్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. యాప్ ద్వారా బుక్ చేసుకునే యూరియాను రైతు వేదిక ద్వారా పంపిణీ చేయాలని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్‌కు యూరియా పంపిణీ బాధ్యతను అప్పగించాలని ఆదేశించారు. యూరియా, ఇతర ఎరువుల కేటాయింపులపై ఎప్పటికప్పుడూ కేంద్రప్రభుత్వానికి లేఖలు రాయాలని ఆదేశించారు.

## కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి..

రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయిన ఎరువులు మొత్తం తెలంగాణకే ఇచ్చేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎరువుల పరిస్థితిపైన అన్ని పార్టీల ఎంపీలతో ఓ సమావేశం నిర్వహించి పరిస్థితిని వివరించాలని సీఎం పేర్కొన్నారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# నాకు సీఎం రేవంత్‌రెడ్డి సర్టిఫికెట్ అవసరం లేదు: కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తెలంగాణ అభివృద్ధిపై తమకు చిత్తశుద్ధి ఉందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మెట్రో అంశంలో బీజేపీపై బురదజల్లుతున్నారంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కిషన్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్–1కు కేంద్రం రూ.1250 కోట్లు ఇచ్చిందని గుర్తు చేశారు. దేశంలో మెట్రో రైలు ఫేజ్ 2, 3లకు ఎలా సహకరిస్తున్నామో.. హైదరాబాద్‌కూ అలాగే కేంద్రం సహకరిస్తుందని తెలిపారుమెట్రో రైలు ప్రాజెక్టు ఆపాలని తానేందుకు చెబుతానంటూ కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా అసహనం వ్యక్తం చేశారు. తాను వద్దంటే ఎక్కడా ప్రాజెక్టులు ఆగవన్నారు. తానెప్పుడూ తెలంగాణ ప్రయోజనాల కోసమే పని చేశానన్నారు. తెలంగాణలో కేంద్రం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో రూ. లక్షా 75 వేల కోట్లతో రహదారుల అభివృద్ధి చేస్తున్నామన్నారు. తెలంగాణ అభివృద్ధి తమ బాధ్యత అని ఆయన పునరుద్ఘాటించారు.తనపై సీఎం రేవంత్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ అనాలోచితంగా మాట్లాడుతున్నారన్నారు. తమకు రేవంత్‌రెడ్డి సర్టిఫికెట్ అవసరం లేదని చెప్పారు. అభివృద్ధి అంశంలో తమకు పాఠాలు నేర్పాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ నేతలకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. తాను సీఎం రేవంత్‌కు కాదు.. ప్రజలకు జవాబుదారీని అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తాను పోరాటం చేశానని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి గుర్తు చేశారు. ఢిల్లీకి రెండుసార్లు తాను వచ్చి ధర్నా చేశానన్నారు. బిల్లు ఆమోదం పొందాకే ఆమరణ దీక్షను తాను విరమించానని వివరించారు. రైల్వే స్టేషన్ల అభివృద్ధి కోసం నాడు కేసీఆర్.. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖలు రాశానని తెలిపారు. రేవంత్ రెడ్డి కోరితేనే తాను అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు.మెట్రో విస్తరణ కోసం చురుగ్గా పనిచేయాలని.. గతంలోనే సీఎం రేవంత్‌కు లేఖ రాసిన విషయాన్ని ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. రేవంత్ అనుకుంటేనో.. నేను అడ్డుకుంటేనో ప్రాజెక్టులు ఆగవని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అలా చేస్తుందేమో.. కానీ బీజేపీ మాత్రం అలా చేయదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కుండబద్దలు కొట్టారు.

# పలు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు.. ఈగల్ ఫోర్స్ అదుపులో 19 మంది

హైదరాబాద్,

తెలంగాణలోని వివిధ కమిషనరేట్ల పరిధిలో గంజాయి, డ్రగ్స్ వినియోగంపై భారీగా ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం ఈగల్ ఫోర్స్ పలు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా 19 మందిని ఈగల్ ఫోర్స్ అదుపులోకి తీసుకుంది. వారికి వైద్య పరీక్షలు నిర్వహించగా.. 14 మందికి గంజాయి పాజిటివ్, మరో వ్యక్తికి గంజాయితోపాటు డ్రగ్స్ పాజిటివ్ వచ్చింది. పట్టుబడిన వారందరూ డ్రగ్స్ వినియోగించినట్లు విచారణలో అంగీకరించారని ఈగల్ ఫోర్స్ వెల్లడించింది. వీరందరిని డీ అడిక్షన్ సెంటర్లకు తరలించామని పేర్కొంది. వీరి తల్లిదండ్రులకు సమాచారం అందించామని తెలిపింది. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లతో పాటు మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో ఈగల్ ఫోర్స్ ఈ దాడులు చేసింది. ఈగల్ ఫోర్స్15 బృందాలను ఏర్పాటు చేసి వారి సమన్వయంతో ఈ ఆపరేషన్ నిర్వహించారు. విచారణలో గంజాయి, డ్రగ్స్ తీసుకున్న వారి నుంచి ఈగల్ ఫోర్స్ పలు కీలక విషయాలు రాబట్టింది. గోవాలోని వగటోర్ బీచ్ ప్రాంతాన్ని ఒక ముఠా కేంద్రంగా తీసుకుని కొకైన్, ఎండీఎంఏ, ఎల్ఎస్‌డీ, హ్యాష్ ఆయిల్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించింది. వాటిని బెంగళూరు, గోవా నుంచి హైదరాబాద్‌కు రవాణా చేస్తున్నట్లు కనుక్కొంది. సినీ పరిశ్రమలోని పలువురికి వీటిని విక్రయించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. సాంకేతిక విశ్లేషణ ద్వారా మొత్తం 44 మంది వినియోగదారులను ఈగల్ ఫోర్స్ గుర్తించింది.డ్రగ్స్ వినియోగదారులు హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకతోపాటు గోవాలో ఉన్నట్లు విచారణలో ఈగల్ టీం కనుక్కొంది. డ్రగ్స్ కొనుగోలు కోసం వినియోగదారులు చక్రపాణి, హర్షిత్ రెడ్డిల ఖాతాలకు రూ.3.13 లక్షలకుపైగా నగదు బదిలీ అయినట్లు గుర్తించింది. 2019 లో వీరిద్దరు ఎన్‌డీపీఎస్ కేసులో అరెస్టయినట్లు ఈగల్ టీం వెల్లడించింది.

# తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్,

తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మెట్రో ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన అవసరం కిషన్ రెడ్డికి లేదన్నారు. అర్థంలేని ఆరోపణలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ సర్టిఫికెట్ తమకు అవసరం లేదని వ్యాఖ్యానించారు. 'సర్' విషయంలో కాంగ్రెస్ గందరగోళం చేస్తోందని మండిపడ్డారు. బంగ్లాదేశ్ వాళ్లకు ఓటు ఇవ్వాలా అని ప్రశ్నించారు. ఇతర దేశాల వారి ఓట్లను తొలగించాలని కాంగ్రెస్ ఎందుకు డిమాండ్ చేయడం లేదని కేంద్ర మంత్రి నిలదీశారు.

## మావోయిస్టులు ఇక లేరు..

మావోయిస్టులు చివరికి సాధించింది ఏంటి అని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. తుపాకీ గొట్టంతో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని.. అభం శుభం తెలియని మైనర్లు ప్రాణాలు కోల్పోయారన్నారు. చివరికి మావోయిస్టు సంస్థని నిషేధానికి గురయ్యేలా చేశారని వ్యాఖ్యానించారు. తుపాకీ గొట్టం ద్వారా ఏమీ సాధించలేమని మావోయిస్టు అగ్ర నేతలు కూడా గుర్తించారని.. కేంద్రానికి సహకరించి చాలామంది లొంగిపోయారన్నారు. మావోయిస్టులు ఇక లేరని అన్నారు. మావోయిస్టు భావజాలంతో ఏదైనా సాధిద్దాం అనే ఆలోచన ఉన్న వ్యక్తులు ఆ ఆలోచనలను విరమించుకోవాలని సూచించారు. తుపాకీ గొట్టం ద్వారా ఏమీ సాధించలేమని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

# ల్యాండ్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ నరహరి ఇంట్లో ఏసీబీ సోదాలు.. భారీగా అక్రమాస్తుల గుర్తింపు

హైదరాబాద్,

హైదరాబాద్‌లో మరోసారి ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ల్యాండ్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ మల్టీజోన్–2 కొంకరి నరహరి ఇంట్లో అధికారులు తనిఖీలు చేశారు. ఆయన కార్యాలయాలు, బంధువుల ఇళ్లల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో 13 చోట్ల సోదాలు జరుగుతున్నాయి. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. చార్మినార్‌తో సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు జరుగుతున్నాయి.సోదాల్లో భాగంగా భారీగా అక్రమాస్తులను ఏసీబీ అధికారులు గుర్తించారు. ల్యాండ్ డాక్యుమెంట్‌లు, బంగారు ఆభరణాలతో పాటు రూ.1.10 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. నరహరితో పాటు ఆయన తమ్ముడి నివాసంలో సోదాలు కొనసాగుతున్నాయి. తమ్ముడి ఇంట్లోనూ భారీగా ఆస్తులను అధికారులు గుర్తించారు. ఇప్పటికే స్వాధీనం చేసుకున్న ఆస్తుల వివరాలపై అన్నదమ్ముల నుంచి వివరాలు సేకరిస్తున్నారు.ల్యాండ్ అండ్ సర్వే డిపార్ట్‌మెంట్‌లో మల్టీ జోన్ 2 డిప్యూటీ



డైరెక్టర్‌గా నరహరి కీలక విధులు నిర్వహిస్తున్నారు. భూమి సర్వే, సరిహద్దు వివాదాల పరిష్కారం, భూమి స్వాధీనం వంటి కీలక ఉద్యోగ బాధ్యతలను ఆయన నిర్వర్తిస్తున్నారు. గతంలో రంగారెడ్డి జిల్లాకి ఏడీగా కొంకరి నరహరి పనిచేశారు. దీంతో ఆ సమయంలో కూడా భారీగా అక్రమాలకు పాల్పడినట్టు ఏసీబీ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.


# సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో చంద్రబాబు భేటీ

## టెక్నాలజీ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, ఎఐపై చర్చ

## దాదాపు 30 నిముషాల పాటు ప్రధానితో బాబు భేటీ

**అమరావతి,**

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, పెట్టుబడులు, సాంకేతిక రంగ సహకారం, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి కీలక అంశాలపైసిఎం చంద్రబాబు చర్చించారు. ఏపీ అభివృద్ధికి అవసరమైన టెక్నాలజీ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాల్లో సహకారం అందించాలని సీఎం చంద్రబాబు సింగపూర్ ప్రధానిని కోరారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ తో సోమవారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. సింగపూర్ ప్రధాని అధికారిక నివాసంలో సుమారు 30 నిమిషాల పాటు జరిగిన ఈ భేటీలో ముఖ్యంగా సెమీకండక్టర్ తయారీ ఎకోసిస్టమ్ అభివృద్ధి, నైపుణ్యాల పెంపు అంశాల్లో సింగపూర్ మద్దతు అవసరమని వివరించారు. అమరావతి సహా రాష్ట్రంలోని వివిధ నగరాలు, పట్టణాల్లో అర్బన్ గవర్నెన్స్, నగర ప్రణాళిక, ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనలో భాగస్వామ్యం కావాలని సీఎం కోరారు. ఈ సందర్భంగా అమరావతి రాజధాని నిర్మాణ పనుల పురోగతిపై సింగపూర్ ప్రధాని ప్రత్యేక ఆసక్తి చూపించారు. విద్యా సంస్థలు, అంతర్జాతీయ ప్రమాణాలతో చేపడుతున్న మౌలిక సదుపాయాల నిర్మాణాల గురించి లారెన్స్ వాంగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో అమరావతి ప్రపంచ స్థాయి నివాసయోగ్య నగరాల సరసన నిలుస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో ప్రజారోగ్య రంగం అభివృద్ధి, జనాభా నిర్వహణకు సంబంధించిన చర్యలను కూడా వివరించారు. వ్యవసాయ రంగంపై కూడా ఇరువురు నేతల మధ్య చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి సేద్యం ద్వారా వ్యవసాయం చేస్తున్న విషయాన్ని సీఎం ప్రస్తావించారు. రాష్ట్రంలోని ఉద్యానవన, ఆక్వా ఉత్పత్తులను సింగపూర్ దిగుమతి చేసుకునే అవకాశాలను పరిశీలించాలని కోరారు. ప్రకృతి సేద్యం ఉత్పత్తులకు అంతర్జాతీయ ప్రమాణాల సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ వ్యవస్థలను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు భారత్‌లో వేగంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని ఇద్దరు నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ భేటీ ద్వారా ఆంధ్రప్రదేశ్?సింగపూర్ సంబంధాలు మరింత బలోపేతం కావడంతో పాటు పెట్టుబడులు, సాంకేతిక సహకారం, పట్టణాభివృద్ధి, వ్యవసాయ ఎగుమతుల రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడే అవకాశం ఉందని ఇరువురు నేతలు భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటనలో భాగంగా సింగపూర్‌కి




తీసుకుంటోందని వివరించారు. పోర్టులు, ఎయిర్‌పోర్టుల అభివృద్ధితో పాటు వాణిజ్య, పారిశ్రామిక అవకాశాలను మరింత విస్తరించేందుకు ఆంధ్రప్రదేశ్, సింగపూర్ కలిసి పనిచేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. రాష్ట్రం 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంతో ముందుకు సాగుతోందని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా తగ్గుదల, అందుబాటు గృహ నిర్మాణం, శిశువులు, చిన్నారుల సంరక్షణ వంటి సామాజిక అంశాలపై కూడా ఇరువురు నేతలు అభిప్రాయాలు పంచుకున్నారు. సేవల రంగం తరహాలోనే తయారీ, సరఫరా గొలుసు (సప్లై చైన్) రంగాలు కూడా చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి తెలుగు ప్రజలు, ప్రవాస భారతీయులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో చంద్రబాబు ఓ పోస్టు పెట్టరు. తనకు, తన బృందానికి ఆత్మీయ స్వాగతం పలికిన తెలుగు ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కుటుంబ సమేతంగా తరలివచ్చి చూపించిన ప్రేమాభిమానాలు తనకు ఎంతో ఆనందాన్ని కలిగించాయని పేర్కొన్నారు.

# ఎపిలో పెట్టుబడులు పెట్టండి

### ఏపీకి 1,000 కి.మీ సుదీర్ఘ సముద్ర తీరం

### లాజిస్టిక్స్ పరంగా అనేక అనుకూలతలు

### హైవేలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే కనెక్టవిటీ

### ఆక్వాకల్చర్‌లో నంబర్ 1గా ఉన్న ఆంధ్రప్రదేశ్

### ఎపిని సందర్శించండి..పెట్టుబడులు పెట్టండి

### సింగపూర్‌లో ప్రముఖ సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు భేటీ

**అమరావతి,**

ఏపీకి 1,000 కి.మీ సుదీర్ఘ సముద్ర తీరం ఉందని.. లాజిస్టిక్స్ పరంగా అనేక అనుకూలతలు ఉన్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. హైవేలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే కనెక్టవిటీ ఉందని సీఎం చెప్పారు. లాజిస్టిక్స్ వ్యయం తగ్గించేందుకు ప్రణాళికతో పనిచేస్తున్నామన్నారు. హార్టికల్చర్‌పై లక్ష కోట్లు ఇన్వెస్ట్ చేయబోతున్నామని.. ఆక్వాకల్చర్‌లో నంబర్ 1గా ఉన్నామని వివరించారు. సింగపూర్ పర్యటనలో భాగంగా వివిధ ప్రముఖ సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వరుసగా సమావేశాలు నిర్వహించారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఆయా సంస్థల ప్రతినిధులకు సీఎం వివరించారు. తొలిరోజు పర్యటనలో భాగంగా వైసీహెచ్ లాజిస్టిక్స్ గ్రూప్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ సునీల్ నంబియార్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. సప్లై చైన్, లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుపై గ్రూప్‌తో చర్చలు జరిపారు. ఆటోమేటెడ్, అత్యాధునిక సాంకేతికతతో కూడిన భారీ సప్లై చైన్ సిటీని ఏపీలో నిర్మించే అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... ఆహార ఉత్పత్తులకు వాల్యూఎడిషన్ ద్వారా ఎగుమతులకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఏపీలో అపార అవకాశాలు ఉన్నాయని... ప్రొడక్షన్‌లో కూడా పెట్టుబడులు పెట్టవచ్చున్నారు. 'ఏపీని సందర్శించండి... రాష్ట్రంలో ఉన్న పాలసీలు, అనుకూలతలు చూసి పెట్టుబడులు పెట్టండి' అంటూ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. గూగుల్ క్లౌడ్ ఆసియా–పసిఫిక్ రీజియన్ అధ్యక్షుడు కరణ్ బజ్వాతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అతిపెద్ద ఏఐ, డేటా సెంటర్, డిజిటల్ మౌలిక సదుపాయాల కేంద్రంగా తీర్చిదిద్దే అంశాలపై ఇరువురి మధ్య చర్చకు వచ్చింది. ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ గవర్నెన్స్ రంగాల్లో గూగుల్ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వ సేవల్లో ఏఐ వినియోగంపై గూగుల్ క్లౌడ్ సహకారాన్ని సీఎం కోరారు. రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థను మరింత శక్తిమంతం చేసేందుకు ఆధునిక క్లౌడ్ సాంకేతికతల వినియోగంపై చర్చించారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ టెక్నాలజీలలో యువతకు భారీ స్థాయిలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రతిపాదించారు. గూగుల్ క్లౌడ్‌తో కలిసి ఏఐ స్కిల్లింగ్, క్లౌడ్ సర్టిఫికేషన్ కార్యక్రమాలను విస్తరించాలని భావిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కళాశాలల్లో ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ కేంద్రాల ఏర్పాటుపై చర్చించారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్ర ప్రభుత్వ విజయాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోన్న సంజీవని ప్రాజెక్టులో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు.

# మోడీ నేతృత్వంలో దూసుకుపోతున్న ఇండియా

### దేశాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తున్న ప్రధాని

### మెడికల్ టెక్నాలజీ సహా ఆధునిక పరికరాల తయారీలో ముందంజ

### కేపిటలిస్టుల రౌండ్ టేబుల్ సమావేశంలో సిఎం చంద్రబాబు

**అమరావతి,**

ప్రధాని మోదీ దేశాన్ని అద్భుతమైన వేగంతో అభివృద్ధి చేస్తున్నారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనియాడారు. మెడికల్ టెక్నాలజీ సహా ఆధునిక పరికరాల తయారీలో భారత్‌ది అగ్రస్థానమన్నారు. ఎలక్ట్రానిక్స్ పరికరాలు భారత్ నుంచి ఎగుమతి అవుతున్నాయని సీఎం వెల్లడించారు. సింగపూర్ పర్యటనలో చంద్రబాబు నాయుడు బిజీబిజీగా గడుపుతున్నారు. కాపిటలిస్టుల రౌండ్‌టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. భారత్ సంస్కరణలతో దూసుకుపోతున్న అతిపెద్ద ఆర్థికశక్తి అని అన్నారు. చైనా లాంటి దేశాలు ఆర్థిక అభివృద్ధి సాధించటానికి దశాబ్దాల కాలం పట్టిందని.. కానీ భారత్‌కు అంత సమయం పట్టడం లేదని చెప్పుకొచ్చారు. 5వ జనరేషన్ యుద్ధ విమానాల తయారీ సహా ఇతర ఉత్పత్తులు వస్తున్నాయని అన్నారు. డెమోగ్రాఫిక్ డివిడెంట్‌తో అతిపెద్ద యువశక్తి కలిగిన మానవ వనరులను భారత్ కలిగి ఉందన్నారు. ఏపీలో తయారీ రంగాన్ని ప్రోత్సహించేలా వన్ ఫ్యామిలీ వన్ ఆంత్రప్రెన్యూర్ విధానాన్ని అనుసరిస్తున్నామన్నారు. భూ సమీకరణ అనే కొత్త విధానం ద్వారా ప్రాజెక్టులకు భూములు ఇస్తున్నామని.. అమరావతి రాజధాని ఈ ప్రాతిపదికనే నిర్మిస్తున్నామని చెప్పారు. ఆమ్కా, గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ పరిశ్రమలకు భూములను కేటాయించామని తెలిపారు. శ్రీసిటీ లాంటి ప్రత్యేక పారిశ్రామిక వాడలు పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని సీఎం అన్నారు. పౌర సేవలతో పాటు అన్ని అంశాలకూ టెక్నాలజీని అనుసంధానించామన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పెట్టుబడులకు ఆస్కారం ఉందని తెలిపారు. వెంచర్ కాపిటలిస్టులు ఆ సంస్థ తయారు చేసిన స్టార్టప్‌లకు పెట్టుబడులు అందించే అవకాశం ఉందన్నారు. అత్యుత్తమ ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు వెంచర్ కాపిటలిస్టులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఈ సమావేశానికి సింగపూర్‌లోని భారత హైకమిషనర్ శిల్పక్ అంబులే, ఏపీ మంత్రి నారాయణ, సింగపూర్ స్టార్టప్ వెంచర్ కాపిటలిస్టులు హాజరయ్యారు.

# మైనార్టీ సంక్షేమాన్ని విస్మరించిన గొడ్డలి పార్టీ

### ఐదేళ్ల పాలనలో ఏ ఒక్క పని చేయని జగన్

### మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్ విమర్శ

**అమరావతి,**

గొడ్డలి పార్టీ హయాంలో మైనార్టీ సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్ విమర్శించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల బిడ్డలు డీఎస్సీ ద్వారా టీచర్లుగా ఉద్యోగాలు సాధిస్తే వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు కడుపు మంటగా ఉందన్నారు. కుంభకర్ణుడిలా 9 నెలలు నిద్రపోయి ఇప్పుడు లేచి డీఎస్సీపై వైసీపీ అధినేత విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సోమవారం రాజధాని అమరావతిలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డీ ఫరూక్ విలేకర్లతో మాట్లాడుతూ.. కడపలో హజ్ భవన్ నిర్మిస్తే దాన్ని పూర్తి చేయకుండా ఐదేళ్లు నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనార్టీల కోసం కూటమి ప్రభుత్వంలో రూ.5 వేల కోట్లు కేటాయించామని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా హజ్ యాత్రికులకు రూ. లక్ష ఆర్థిక సాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం ఇస్తూ మైనార్టీ బిడ్డల చదువుకు తోడ్పడుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు వైఎస్ జగన్ కుట్ర చేస్తున్నారని విమర్శించారు. ఒద్యాలలో వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తలేనని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం కర్నూలుకు త్వరలోనే హైకోర్టు బెంచ్ తీసుకొస్తామన్నారు. గత ప్రభుత్వంలో 85 శాతం హామీలకు వైఎస్ జగన్ ఎగనామం పెట్టారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 90 శాతం హామీలను అమలు చేసిందన్నారు. ఆస్తుల కోసం తల్లి, చెల్లిని వేధిస్తున్నారంటూ జగన్‌పై నిప్పులు చెరిగారు. త్వరలో తల్లి, చెల్లిని జగన్ చంపేసినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదన్నారు.

# ఫ్యూచర్ సిటీ కోసం శరవేగంగా అడుగులు

### సింగపూర్ కంపెనీకి మాస్టర్ ప్లాన్ బాధ్యతలు?

**హైదరాబాద్,**

: ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిన సిఎం రేవంత్ రెడ్డి ఇటీవలఏ అక్కడ ఫ్యూచర్ సిటీ వెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయాన్ని ప్రారంభించారు. దీనికితోడు మాస్టర్ ప్లాన్ కూడా సిద్ధం చేస్తున్నారు. రానున్న ఆరేడేళ్లలో ఫ్యూచర్ సిటీని అందుబాటులోకి తీసుకుని రావడం లక్ష్యంగా శరవేగంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీనికితోడు కొన్న ప్రభుత్వ కార్యాలయాలను అక్కడికి తరలిస్తున్నట్లు వార్తలు వస్తున్నారు. ఇదే క్రమంలో ఫ్యూచటర్ సిటీ మాస్టర్ ప్లాన్ ఈ బాధ్యతలను సింగపూర్ కంపెనీకి ప్రభుత్వం అప్పగించినట్టు తెలుస్తున్నది. ఇందుకోసం గ్లోబల్ టెండర్లను పిలువగా.. ఆరు సంస్థలు టెండర్లలో పాల్గొన్నాయి. అందులో సింగపూర్‌కు చెందిన డీపీ ఆర్కిటెక్ట్స్ అనే సంస్థ లోయెస్ట్ బిడ్డర్‌గా నిలిచిందని సమాచారం.దీంతో ఆ సంస్థకే మాస్టర్ ప్లాన్ తయారీ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించినట్టు సమాచారం. 765 చదరపు కిలోమీటర్ల మేర ఫ్యూచర్ సిటీకి ఆ సంస్థ మాస్టర్ ప్లాన్ తయారు చేయనున్నది. 9 నెలల్లో మాస్టర్ ప్లాన్‌ను తయారు చేసి ఇచ్చేలా సంస్థకు బాధ్యతలు అప్పగించినట్టు అధికారవర్గాలు చెబుతున్నాయి. తొలిదశలో భాగంగా 30 వేల ఎకరాలపై మాస్టర్ ఎ÷–లాన్‌ను సిద్ధం చేయనున్నారు. అందులో భాగంగా వేటికి ఎంత భూమి వినియోగించాలి.. మౌలికవసతుల అవసరాలు, అభివృద్ధి ప్రాధాన్యాలను ప్లాన్‌లో పొందుపరచ నున్నారు. మొత్తంగా 30 వేల ఎకరాల్లో 13 వేల ఎకరాలను మౌలికవసతులు, పారిశ్రామిక అవసరాల అభివృద్ధికి వాడుకోబోతున్నారు. డెవలప్‌మెంట్‌లో భాగంగా లైఫ్‌సైన్సెస్, ఎలక్ట్రానిక్స్ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు తెలుస్తున్నది. 13 వేల ఎకరాల్లో సింహభాగం లైఫ్?సైన్సెస్‌కు కేటాయించనున్నారు. 4 వేల ఎకరాల్లో లైఫ్‌సైన్సెస్ హబ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఆ తర్వాత 2,177 ఎకరాల్లోఎలక్ట్రానిక్స్ అండ్? అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్? జోన్‌ను అభివృద్ధి చేస్తారని తెలుస్తున్నది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ వెహికల్స్‌కు ట్రెండ్, డిమాండ్ పెరగడంతో దానికీ ప్రాధాన్యం ఇచ్చారు. ఎలక్ట్రిక్ వెహికల్స్, ఎనర్జీ పార్క్ కోసం దాదాపు 2 వేల ఎకరాలు కేటాయించినట్టు తెలిసింది. ఏఐ సిటీ కోసం 400 ఎకరాలు, డేటా సెంటర్ హబ్ కోసం 310 ఎకరాలు, హెల్త్ సిటీకి 594 ఎకరాలు, ఎడ్యుకేషన్ అండ్ యూనివర్సిటీ డిస్ట్రిక్ట్ కోసం 255 ఎకరాల కేటాయింపులు చేసినట్టు చెబుతున్నారు. వాటితోపాటు రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌ల అభివృద్ధి కోసం 2,477 ఎకరాలను కేటాయించారు. మిక్స్‌యూజ్‌పర్పస్‌లో ఎంటర్‌టైన్‌మెంట్, స్పోర్ట్స్, ఫర్నీచర్? మాన్యుఫ్యాక్చరింగ్‌కు కూడా భూములు కేటాయించినట్టు చెబుతున్నారు. ట్రాన్స్‌పోర్ట్ కారిడార్లు, యుటిలిటీ నెట్‌వర్క్స్, సోషల్? ఇన్‌ఫ్రాస్టక్చర్, వాణిజ్య ప్రాంతాలు, పర్యావరణ పరిరక్షణ ప్రాంతాలను మాస్టర్ ప్లాన్‌లో పొందు పరచనున్నారు. ప్రస్తుతం ఎఫ్?సీడీఏ ప్రాంతం వివిధ హద్దుల్లోకి వస్తున్నది. ఉత్తర భాగంలోని కొన్ని ప్రాంతాలు హెచ్ఎండీఏ, మధ్యభాగంలో హైదరాబాద్ ఫార్మా సిటీ ఏరియా ఉంటున్నది. దక్షిణ భాగం గ్రామీణ ప్రాంతాలే ఉన్నాయని చెబుతున్నారు. ప్లాన్ ప్రకారం సిటీ అభివృద్ధిపై సమగ్ర ప్రణాళికను పొందుపరుస్తారని అధికారులు చెబుతున్నారు.




# అధిక జ్యేష్ఠం..ఆరంభం

### శుభకార్యాలకు అనువు కాదు

**తిరుపతి,**

ఆదివారం నుంచి అధిక జ్యేష్ఠ మాసం ఆరంభమయ్యింది. అధిక మాసం అంటే అనే సందేహాలు వస్తుంటాయి. ఒకే సంవత్సరంలో ఒకే పేరున్న మాసం రెండు సార్లు వస్తే మొదటిదాన్ని అధికం అని, రెండవదాన్ని నిజమాసమని, శుద్ధం అని అంటారు. హిందూ పంచాంగం చంద్రుడి గమనాన్ని అనుసరిస్తుంది, అయితే గ్రెగోరియన్ క్యాలెండర్ సూర్యుని ఆధారంగా ఉంటుంది. చాంద్రమాన సంవత్సరం సుమారు 354 రోజులు ఉండగా, సౌర సంవత్సరం 365 రోజులు ఉంటుంది. ఈ రెండు మధ్య వచ్చే వ్యత్యాసం వల్ల ప్రతి సంవత్సరం 10,11 రోజుల తేడా



ఏర్పడుతుంది. ఈ తేడా ఒక నెలకు చేరినప్పుడు, సుమారు మూడు సంవత్సరాలకు ఒకసారి అదనపు నెలను జోడిస్తారు. దానినే అధిక మాసం అంటారు. ఇది కాలమానం సమతుల్యతను కాపాడడంలో సహాయపడుతుంది. మతపరంగా ఇది ఆధ్యాత్మిక సాధనకు అత్యుత్తమ సమయంగా భావించబడుతుంది. ఈ ఏడాది మే 17, ఆదివారం నుంచి అధిక జ్యేష్ఠ మాసం ప్రారంభం అయ్యింది. 'అసంక్రాంతి మాసో అధికమాసః' అని సనాతన ధర్మశాస్త్రంలో వివరించి ఉంది. అంటే సూర్యుడు ఒక రాశి నుంచి ఇంకో రాశిలోకి ప్రయాణించడాన్ని సంక్రమణం లేదా సంక్రాతి అంటారు. ఏ మాసంలో అయితే సూర్యుడు ఒక రాశి నుంచి ఇంకో రాశిలోకి ప్రవేశించడో ఆ మాసాన్ని అధిక మాసమని అంటారు. పురాణ కథల ప్రకారం, ఈ అదనపు మాసాన్ని మొదట మల మాసం అని పిలిచేవారు. దానిని శుభకార్యాలకు అనుకూలంగా భావించలేదు. ఏ దేవుడు కూడా దీనికి అధిపతిగా ఉండటానికి ముందుకు రాలేదు. అప్పుడు శ్రీమహావిష్ణువు.. తన పేరు అయిన 'పురుషోత్తమ'ను దీనికి ఇచ్చాడు. అప్పటి నుండి ఇది 'పురుషోత్తమ మాసం'గా ప్రసిద్ధి చెందింది. ఈ మాసంలో విష్ణువును ఆరాధిస్తే అనేక రెట్లు పుణ్యఫలాలు లభిస్తాయని విశ్వాసం. చైత్రం నుండి ఆశ్వయుజ మాసం (మార్చి–అక్టోబర్) మధ్య కాలంలో ఏ నెలలో సూర్య సంక్రమణం (సూర్యుడు కొత్త రాశిలోకి ప్రవేశించడం) జరగదో, ఆ నెల అధిక మాసంగా పరిగణించబడుతుంది...మళ్ళీ 2029 సాధారణ నామ సంవత్సరంలో చైత్ర మాసము అధిక మాసం వస్తుంది..

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

# విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి పేట్టాలి-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ప్రభుత్వ పాఠశాలల్లో గణితం, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,హరిజనవాడ ప్రభుత్వ పాఠశాలలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో జరుగుతున్న నూతన విద్యార్థుల ప్రవేశాల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. అలాగే విద్యార్థులకు పంపిణీ చేయుటకు అందిన కొత్త పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్‌ను తనిఖీ చేసి, కొందరు విద్యార్థులకు స్వయంగా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. వనపర్తి బాలికల ఉన్నత పాఠశాలలో నూతన విద్యార్థుల ప్రవేశాలపై కలెక్టర్ ఆరా తీయగా, ప్రస్తుతం 702 మంది విద్యార్థులు ఉన్నారని, నిన్న పాఠశాల పునఃప్రారంభం కాగా ఇప్పటివరకు 65 మంది విద్యార్థులు కొత్తగా చేరారని తెలిపారు. ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య వెయ్యి దాటుతుందని భావిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. గణితం, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగు పరచాలని, ఈ విద్యా సంవత్సరంలో ఈ సబ్జెక్టుల్లో ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలో చేరిన విద్యార్థులకు ప్రవేశ సమయంలోనే అపార్ ఐడీలను రూపొందించాలని, యూ-డైస్ పోర్టల్‌లో విద్యార్థుల వివరాలను సకాలంలో నమోదు చేసి నవీకరించాలని సూచించారు. పాఠశాలలకు అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడలు లేదా ఇతర మౌలిక వసతులు అవసరమైతే జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) ద్వారా ప్రతిపాదనలు పంపించాలని, వాటికి అవసరమైన పరిపాలనా అనుమతులు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే విద్యార్థుల డ్రాప్ బాక్స్‌లో ఎలాంటి పెండింగ్ అంశాలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో, ఇంచార్జ్ డిఇఓ యాదయ్య, ప్రిన్సిపల్స్ ఉమాదేవి, చంద్రశేఖర్, ఇతర విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతో పని చేయాలి.. ఆదర్శ గ్రామలుగా తీర్చిదిద్దాలి

### గ్రామాల అభివృద్ధి లో ఫోరమ్ సమిష్టిగా పని చేయాలి

### గ్రామాల అభివృద్ధి లో నా సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది

### నారాయణ రావు పేట మండలం ఉప సర్పంచ్ ల ఫోరం ను అభినందించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



నూతనంగా ఎన్నికైన నారాయణ రావు పేట మండలం ఉప సర్పంచ్ ల ఫోరం సభ్యులు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ని సిద్దిపేట క్యాంపు కార్యాలయం లో కలిశారు. ఈ సందర్భంగా వారికీ శాలువా తో సన్మానించి అభినందించారు. ఉప సర్పంచ్ ల ఫోరం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనీయమని ఇదే స్ఫూర్తి తో ఐక్యత తో కలసికట్టుగా గ్రామాల అభివృద్ధి లో పాటు పడాలని, సిద్దిపేట నియోజకవర్గం ఎన్నో అవార్డు లు సాధించి దేశం లోనే ఆదర్శం గా నిలిచిందని అందులో నారాయణ రావు పేట మండలం లో ఎన్నో ఆదర్శ గ్రామాలు గా తీర్చిదిద్దుకున్నామని చెప్పారు. అభివృద్ధి పై అడుగులు వేస్తు ప్రజల తో మైమైకమై అభివృద్ధి కి పాటు పడాలని, ఆదర్శ గ్రామాలుగా తీరదిద్దాలన్నారు. నిత్యం వినూత్న కార్యక్రమాల చేపట్టే విధంగా ఫోరం పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో నూతనంగా ఎన్నికైన ఫోరం అధ్యక్షులు నవీన్ ఫోరం సభ్యులు, మాజీ ఎంపీపీ బాల మల్లు, సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, పార్టీ మండల మాజీ అధ్యక్షులు కొనయ్య ఎల్లయ్య, మాజీ సర్పంచ్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అభివృద్ధి పనులు నాణ్యతతో గడువు లోపు పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్



వనపర్తి మండలంలోని నాగమ్మ తండా గ్రామ పంచాయతీని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మంగళవారం సందర్శించిన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మాణం లో ఉన్న గ్రామ పంచాయతీ భవనం, వీవో భవనాల పనులను పరిశీలించిన నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని ఏఈ (పీఆర్) అధికారికి సూచించారు. పనుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, నిర్మాణ నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అనంతరం గ్రామ నర్సరీని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్, నర్సరీ నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు. మొక్కల సంరక్షణ, వాటి పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఫీల్డ్ ఆఫీసర్, సిబ్బంది ఆదేశాలు జారీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో నర్సరీల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ), ఎంపీడీఓ, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి, ఏఈ (పీఆర్) తదితర అధికారులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను అభినంధించిన పోలీస్ కమిషనర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :



చిన్నారులపై లైంగిక వేధింపులు పోక్సో కేసుల్లో, గంజాయి వంటి తీవ్రమైన చీణూూ (ఎన్ డి పి ఎస్ కేసుల్లో బలమైన సాక్ష్యాధారాలు కోర్టుకు సమర్పించడం, ప్రాసిక్యూషన్, పోలీసుల సమన్వయంతో నేరం రుజువు చేయడంలో కీలక పాత్ర పోషిస్తూ... నేరస్థులకు జీవిత ఖైదు, 20 ఏళ్ల జైలు శిక్ష మొదలు అనేక కఠిన కారాగారా శిక్షలు పడేలా కృషి చేసిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జమ్ముల శరత్ కుమార్ రెడ్డి ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఏడాదిలో ఇప్పటికే ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్, రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదు అయిన ఐదు పోక్సో కేసుల్లో ఖమ్మం అర్బన్ కేసు లో నిందుతుడికి జీవిత ఖైదు, రఘునాథపాలెం కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష, ఖమ్మం రూరల్ రెండు వేర్వేరు కేసులో ఏడు, ఐదు సంవత్సరాల జైలు,రఘునాథపాలెం కేసులో మూడు సంవత్సరాల ఆరు నెలల శిక్ష పడ్డాయి. అదేవిదంగా గంజాయి వంటి 10 చీణూూ (ఎన్ డి పి ఎస్ ) కేసుల్లో ఆరు కేసుల్లో 20 ఏళ్ల కఠిన కారాగారా శిక్ష, మరో రెండు కేసుల్లో 10 ఏళ్ల జైలు, ఒక కేసులో ఏడు ఏళ్ల జైలు, రెండు కేసుల్లో ఏడాది వరకు జైలు శిక్ష పడేలా చేయడంలో కీలక పాత్ర పోషించిన నేపథ్యంలో పోలీస్ కమిషనర్ అభినందించారు.

# పాలకవర్గం సమావేశంలో పాల్గొన్న, ఎమ్మెల్యేడా,,తెల్లం.వెంకట్రావు,



భద్రాచలంగ్రామపంచాయతీకార్యాలయంలోజరిగేపాలకవర్గంసమావేశంలో పాల్గొని పాలకవర్గ సభ్యులకు భద్రాచలంఅభివృద్ధికికోరకుసూచనలు,సలహాలు తెలియజేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం.వెంకట్రావు, మాట్లాడుతూ సర్పంచ్ పూనెం.కృష్ణ దొర,కి మరియు వార్డ్ మెంబెర్స్ కు పంచాయతీ ఈ ఓ కి తగుసూచనలు ఇస్తూజరిగేఅభివృద్ధిపనులపైచర్చించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం.కృష్ణదొర,ఉపసర్పంచ్ రత్నం. కవిత,వార్డుసభ్యులుచెంచు.సుబ ్బారావు,బొంబోతుల.రాజీవ్, బొంత.రమణ,బండారు.శరత్ బాబు,నర్రా.వాణి, అబ్బినేని.వీనిల రాణీ,కావూరి.గోపి, పెద్దినేని.లక్ష్మి,కారం.సుజాత,నిట్టా. రాజు,భుక్య.సుశీల,కారం .దుర్గాం ాావు,తాటి.ఉదయ్,ఇనమల.అశోక్, సున్నం.ఈశ ్వరి,సున్నం.భూల క్ష్మి, జగ్గా.కుమారి,తుర్రం.మహేష్,ఇర్ప. అనసూయ,మరియుగ్రావ ుపంచాయ ుతీ కార్యనిర్వహణాధికారిశ్రీనివాసరావు,గ్రామపంచాయతీసిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## నార్కట్‌పల్లిలో రోడ్డు ప్రమాదం : వ్యక్తి మృతి

నల్గొండ జిల్లా ?నార్కట్‌పల్లి మండల పరిధిలోని జిందాల్ ఫ్యాక్టరీ సమీపంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏపీ లింగోటం గ్రామానికి చెందిన వ్యాపారి పల్లగొర్ల లింగయ్య (50) అక్కడికక్కడే మృతి చెందాడు. ?పోలీసుల వివరాల ప్రకారం లింగయ్య నార్కట్‌పల్లిలో పని ముగించుకుని తన ఎలక్ట్రిక్ స్కూటర్‌పై తిరిగి గ్రామానికి వెళ్తుండగా, హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్తున్న ఎర్టిగా కారు వెనుక నుండి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలై లింగయ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడి భార్య నాగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మునుగోడుకు చెందిన కారు డ్రైవర్ దోమలపల్లి రాజుపై నార్కట్‌పల్లి ఎస్ఐ పి.విష్ణుమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# సంపాదకీయం...

# అసలు సమస్యలనొదిలి ఆర్భాటం!

నేడు భారతదేశంలో కాక్రోచ్ జనతా పార్టీ గురించి చర్చ జరుగుతున్నది. అన్ని రకాల మీడియా సంస్థలు విపరీతంగా ప్రచారం ఇస్తున్నాయి. అలాంటి ప్రచారం ఇవ్వడంలో, ఆ పార్టీ విధానాల్లో ప్రత్యేక ఏముంది, ఆ పార్టీ పుట్టుక ఎలా జరిగింది అన్న దాన్ని చూడాల్సి ఉంది. సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి 15- మే, -2026 నిరుద్యోగ యువతను 'బొద్దింకలు', సమాజ పరాన్నజీవులుగా సంబోధించారు. దానిపై విమర్శలు రావటంతో తన వ్యాఖ్యలను తప్పుగా వక్రీకరించారని, తాను నకిలీ, బోగస్ డిగ్రీలతో న్యాయవ్యవస్థలోకి ప్రవేశించిన వ్యక్తులను ప్రత్యేకంగా విమర్శించానని, నిరుద్యోగ యువతను కాదని ప్రధాన న్యాయమూర్తి తిరిగి 16-, 5- 2026న వివరణ ఇచ్చారు. ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యపై వ్యంగ్యంగా స్పందించిన మాజీ అమ్‌ఆద్మీ పార్టీ సోషల్ మీడియా వ్యూహ కర్త అభిజిత్ దీప్కే 16- మే, -2026న కాక్రోచ్ జనతా పార్టీని స్థాపించినట్లు ప్రకటించాడు. తర్వాత ఒక్క రోజులోనే తనకు తానుగా పార్టీని ప్రకటించాడు. చేసిన ఒక వ్యాఖ్యపైన పార్టీ ప్రకటన చేయడం, అసలు పార్టీల ఏర్పాటునే అవహేళన చేసే విధంగా ఉంది. ప్రస్తుత సామాజిక వ్యవస్థ ఎడల అభిప్రాయం, ఆ వ్యవస్థలో ఉన్న వర్గాల స్వభావం, వ్యవస్థ మార్పు గురించిన అవగాహన, అందుకు అనుసరించే కార్యాచరణ ఒక పార్టీ ఏర్పాటుకి ఉండాల్సిన అంశాలు. వీటి ఎడల తన అవగాహనను కాక్రోచ్ జనతా పార్టీ ప్రకటించలేదు. యువత యొక్క, యువత చేత, యువత కోసం రాజకీయ ఫ్రంట్‌గా, ప్రజాస్వామ్యబద్ధమైనదిగా అభివర్ణించుకున్నది. నేటి వ్యవస్థ గురించి, దాని మార్పు గురించి సిజెపి మాట్లాడటం లేదు. ప్రజల మౌలిక సమస్యలను ప్రస్తావించడం లేదు. ఆర్థిక అసమానతల గురించి మాట్లాడటం లేదు. అంటే దాని అర్థం ఆర్థిక అసమానతలను, సంపద కేంద్రీకరణను, దోపిడీ చేసే వర్గాలను వ్యతిరేకించకపోవడమే. నేటి వ్యవస్థను సమర్థించడమే. సిజెపి ఐదు అంశాల ప్రణాళికను విడుదల చేసింది. 2. ఏదైనా చట్టబద్ధమైన ఓటు తొలగించబడితే చీఫ్ ఎన్నికల కమిషనర్‌ని 'ఉపా' చట్టం కింద అరెస్టు చేయాలి. 3. పార్లమెంట్ స్థానాలను పెంచకుండానే మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలి. అన్ని కేబినెట్ పదవుల్లో వారికి 50% పదవులు కల్పించాలి. 4. స్వతంత్ర మీడియాకు మార్గం సుగమం చేయడానికి అదానీ గ్రూపు, రిలయన్స్ ఇండస్ట్రీస్ యాజమాన్యంలోని అన్ని మీడియా సంస్థల లైసెన్స్‌లు రద్దు చేయాలి. 5. ఒక పార్టీ నుండి మరో పార్టీకి ఫిరాయించే ఎంఎల్‌ఎ, ఎంపిలు 20 సంవత్సరాలపాటు ఎన్నికల్లో పాల్గొనకుండా, ప్రభుత్వ పదవులు చేపట్టకుండా నిషేధించాలి. ఇవన్నీ అన్ని అందరూ చేసే జనరల్ డిమాండ్లే. మహిళా రిజర్వేషన్లు, మరొక పార్టీలోకి ఫిరాయించిన వారి సభ్యత్వ రద్దు ఎన్నికల చట్టంలోనే ఉంది. కాకపోతే సిజెపి రిజర్వేషన్ల సంఖ్యను, ఎన్నికల్లో నిషేధపు సంవత్సరాల పెంపును మాత్రమే చెప్పింది. ఎన్నికల్లో, మంత్రి పదవుల్లో మహిళా రిజర్వేషన్లు అవసరమే. నేడు ఎన్నికల ఖర్చు వందల కోట్లతో కూడుకున్నది. ఒక పేద కుటుంబం మహిళ అంత డబ్బు ఖర్చు చేసి ఎన్నికల్లో గెలవగలదా! అసలు పోటీ చేయగలదా! ఎన్నికల్లో గెలిచిన సంపన్నవర్గాల మహిళలు, తమ వర్గ ప్రయోజనం కోసమే ఉన్నా, నేటి పితృస్వామ్య పురుషాధిక్య సమాజంలో మహిళా రిజర్వేషన్లు సమర్థనీయమే. కాక్రోచ్ జనతా పార్టీ సోషలిజం, లౌకిక ప్రజాస్వామ్య వంటి పదాలు ఉచ్ఛరించడం జరిగింది. ఆ పదానికి అర్థం తెలిసినట్లు లేదు. నేటి వ్యవస్థలో మార్పులేకుండా, గ్రామీణ పేదలకు భూ పంపిణీ జరగకుండా, పరిశ్రమలపై కార్మికుల భాగస్వామ్యం లేకుండా, సంపద సమాజపరం చేయకుండా, ఆర్థిక వ్యత్యాసాలు తొలగించకుండా సోషలిజం ఎలా సాధ్యం అవుతుంది. వీటి గురించి కాక్రోస్ జనతా పార్టీ మేనిఫెస్టోలోనే లేదు. దేశంలో నిరుద్యోగం 9% పైగా ఉంది. యువతలో ఇది 50% పైగా ఉంది. ప్రతి ఇద్దరు యువకుల్లో ఒకరు నిరుద్యోగిగా ఉన్నాడు. మోడీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు కల్పిస్తానని వాగ్దానం చేసి పూర్తిగా విఫలమైంది. ఉద్యోగం లేక ఉపాధి దొరకక్క యువత నిరాశ, నిస్పృహతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎంట్రన్స్ పేపర్ల లీకేజీ పరంపరలో భాగంగా నీట్ పేపర్ లీకేజీ బయటపడడంతో




యువతలో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలనే డిమాండ్ ముందుకు వచ్చింది. దీన్ని గమనించిన సిజెపి సృష్టి కర్త అభిజిత్ దీప్కే అమెరికా నుండే విద్యా శాఖ మంత్రి రాజీనామాను డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాకు పిలుపు ఇచ్చారు. నేటి విద్యా వ్యవస్థవల్ల, పేపర్ లీకేజీల వల్ల నష్టపోతున్న నిరుద్యోగులు, విద్యార్థులు ఈ ధర్నాకు కదిలివచ్చారు. అభిజిత్ దీప్కే అంబేద్కర్, రాజ్యాంగం స్ఫూర్తి దాయకం అని చెప్పారు. విద్యాశాఖ మంత్రి రాజీనామాను డిమాండ్ చేశారు. శ్రీలంక, నేపాల్ జెడ్ జెన్ ఉద్యమాల వల్ల ప్రభుత్వాలు మారాయే తప్ప వ్యవస్థ స్వరూపంలో మార్పు జరగలేదు. ఆ ఉద్యమ నాయకులు ప్రజల మౌలిక సమస్యలకు, వ్యవస్థకు మధ్య ఉన్న సంబంధాన్ని విస్మరించారు. మరిన్ని కనుగొనండి తాజా వార్తలు సేవ ఆన్‌లైన్ వార్తాపత్రిక యాక్సెస్ తెలంగాణ వార్తల సేవ మౌలిక సమస్యల పరిష్కారం ప్రాధాన్యతను గుర్తించలేదు. అందుకే ప్రస్తుత వ్యవస్థల ప్రతినిధులుగా ప్రభుత్వాలు ఏర్పాటు చేశారు. ఫలితంగా ఆ దేశాల్లోని ప్రజల మౌలిక సమస్యలు యథాతథంగా కొనసాగుతున్నాయి. అన్నాఅజారే అవినీతికి వ్యతిరేకంగా 2011లో భారతదేశంలో పెద్దఎత్తున ఉద్యమం జరిపారు. అవినీతి వల్ల ఇబ్బందులుపడిన ప్రజలు విస్తృతంగా ఉద్యమంలో పాల్గొన్నారు. నేటి భారత సామాజిక వ్యవస్థలో అవినీతి అంతర్భాగమన్న దాన్ని అన్నా అజారే విస్మరించారు. వ్యవస్థకు వ్యతిరేకంగా చేయాల్సిన పోరాటం అవినీతి వ్యతిరేక పోరాటంగా మారింది. చివరికి ఉద్యమం ఎటువంటి ప్రయోజనం లేకుండానే ముగిసింది.

# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ కల సాకారం దిశగా అడుగులు.. పారదర్శకంగా భూసేకరణ!

ఆదిలాబాద్ ప్రజల దశాబ్దాల కల అయిన ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఇక్కడ జాయింట్ యూజర్ (డిఫెన్స్-సివిల్) ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధమైంది. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్, బెంగళూరుకు చెందిన ఎయిర్‌ఫోర్స్ ఉన్నతాధికారులు మరియు రాష్ట్ర సివిల్ ఏవియేషన్ డైరెక్టర్ భరత్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జియో కోఆర్డినేట్ల ఆధారంగా అత్యంత పారదర్శకంగా భూసేకరణ చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు. సీఎంఓ సూచనల మేరకు త్వరితగతిన భూములను సేకరించి రక్షణ శాఖకు, ఎయిర్‌పోర్ట్ అథారిటీకి అప్పగిస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు సివిల్ ఏవియేషన్, డిఫెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రావడం ప్రజలకు ఒక చారిత్రాత్మక అవకాశమని ఆయన అభివర్ణించారు.

**క్షేత్రస్థాయి పరిశీలన మరియు భూమి కేటాయింపుల వివరాలు**

ఈ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి మొత్తం 1,840 ఎకరాలు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. ఇప్పటికే 360 ఎకరాలు రక్షణ శాఖ పరిధిలో ఉండగా, గతంలో రాష్ట్ర ప్రభుత్వం 700 ఎకరాల భూసేకరణకు అనుమతి మంజూరు చేసింది. దీనికి అదనంగా డిఫెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఎయిర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్) కోసం 1,500 ఎకరాలు, సివిల్ ఏవియేషన్ రన్‌వే విస్తరణ కోసం మరో 80 ఎకరాలను కేటాయించేందుకు ప్రాథమిక ఆమోదం లభించింది. ఈ సమీక్షా సమావేశానికి ముందు అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన, మైక్రో లెవెల్ సర్వే నిర్వహించి, రన్‌వే విస్తరణతో పాటు పలు సాంకేతిక అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో వేగంగా అడుగులు**

ఎయిర్‌పోర్ట్ లొకేషన్ల పరిశీలన విజయవంతంగా పూర్తయిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంపూర్ణ



సమన్వయంతో ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నామని ఎంపీ గోడం నగేష్ తెలిపారు. గత మార్చి నెలలోనే ఢిల్లీలో కేంద్ర మంత్రులతో ఈ ప్రాజెక్టుపై సుదీర్ఘంగా చర్చించామని, మే 15న కేంద్ర ఉన్నతస్థాయి బృందం క్షేత్రస్థాయి పరిశీలన కూడా జరిపిందని ఆయన గుర్తుచేశారు. ఈ తాజా సమావేశంతో జాయింట్ యూజర్ ఎయిర్‌పోర్ట్ భూసేకరణపై పూర్తి స్పష్టత వచ్చిందని ఎమ్మెల్యే పాయల శంకర్ హర్షం వ్యక్తం చేశారు. 1,500 ఎకరాలను రక్షణ శాఖకు అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి లేఖ రాసిందని, మిగిలిన 800 ఎకరాల అనుమతుల ప్రక్రియ వేగంగా జరుగుతోందని వివరించారు. తదుపరి విధానపరమైన నిర్ణయాల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులతో త్వరలో ఢిల్లీలో ఒక ఉమ్మడి సమావేశం జరగనుందని వెల్లడించారు. ఈ ఉన్నతస్థాయి సమీక్షలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, ఎస్. రాజేశ్వర్, ఎయిర్‌ఫోర్స్ అధికారులు జేపీ సబర్వాల్, ఎస్.జి. హెగ్డే, ఎస్.కె. రెడ్డి, ఆర్డీఓ జగదీశ్వర్, ల్యాండ్ సర్వే ఏడీ ప్రభాకర్, తహశీల్దార్లు శ్రీనివాస్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు, వికలాంగుల సంక్షేమానికి పెద్దపీట వేయాలి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో పనిచేస్తున్న వృద్ధాశ్రమాలు, ఆటిజం హోమ్స్, వికలాంగుల గృహాలు మరియు పునరావాస కేంద్రాల ఇన్చార్జ్‌తో జూన్ 16 మంగళవారం కలెక్టరేట్లోని ప్రజావాణి సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) విజయేందర్ రెడ్డి ఒక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు



చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సంస్థలన్నీ సంబంధిత చట్టాలు, నియమాలు మరియు ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఆశ్రమాలు మరియు కేంద్రాల్లో నివసిస్తున్న వృద్ధులు, వికలాంగులు, ఇతర లబ్దిదారుల భద్రత, సంక్షేమం, ఆరోగ్యం, పరిశుభ్రతకు మరియు వారు గౌరవప్రదమైన జీవనం సాగించేలా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్వాహకులను ఆయన ఆదేశించారు. నివాసితులకు తగిన వసతి, పోషకాహారం, వైద్య సేవలు, పారిశుద్ధ్య సదుపాయాలు కల్పించడంతో పాటు సురక్షితమైన వాతావరణం ఉండేలా చూడాలని నొక్కి చెప్పారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులతో పాటు ఆటిజంతో బాధపడుతున్న చిన్నారుల రక్షణ మరియు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇదే క్రమంలో, దివ్యాంగులకు అవసరమైన వీల్ చైర్ వంటి పరికరాలను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా సంక్షేమ అధికారిని (డిడబ్ల్యూఓ) అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ప్రత్యేకంగా ఆదేశించారు. అలాగే, అన్ని సంస్థలు సంబంధిత అధికారుల నుండి అవసరమైన రిజిస్ట్రేషన్లు, పునరుద్ధరణలు, చట్టబద్ధమైన అనుమతులను పొందాలని, నిర్దేశిత రికార్డులు, రిజిస్టర్లు, ఇతర పత్రాలను సక్రమంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ శాఖల అధికారులు నిర్వహించే తనిఖీలకు పూర్తి సహకారం అందించాలని, ఆ తనిఖీల్లో ఏవైనా లోపాలు గుర్తిస్తే వెంటనే వాటిని సరిదిద్దాలని నిర్వాహకులకు గట్టి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు వెంకట్ రెడ్డి, శ్యాంప్రకాష్, మహిళా, శిశు, వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ అధికారి, శాఖ అధికారులు, సీడీపీఓలు, సూపర్వైజర్లు మరియు వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో స్కీమ్‌లుండవు.. ఓన్లీ స్కామ్‌లే

కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల ప్రయోజనార్థం అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఉండవని, కేవలం స్వప్రయోజనం లక్ష్యంగా దోచుకోవడాన్నే పథకంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెట్టుకున్నట్లు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న పాలనను చూస్తుంటేనే తెలుస్తోందన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్‌లో ఎస్.ఐ.ఆర్‌పై బీఎల్‌ఏల శిక్షణ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనన్నారు. సర్ అనే కార్యక్రమంతో ఓట్లను తొలగించే కార్యక్రమం కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వం చేపడుతుందని విమర్శించారు.పశ్చిమబెంగాల్, బీహార్‌లో అలాగే జరిగిందని, దీంతో అక్కడ భారీ ఎత్తున ఓట్లను అక్రమంగా తొలగించారని ఆరోపించారు. అదే త్వరలో తెలంగాణ రాష్ట్రంలో సర్ అనే కార్యక్రమంలో ఓట్లను అక్రమంగా తొలగించే విధంగా చేస్తున్నారని అలా జరగకుండా ఉండేందుకు గ్రామాల్లో బీఎల్ఏ లు ప్రతిరోజు ఓటర్లను పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా దోచుకుంటుందని హైడ్రా పేరుతో ఎన్నో ఇండ్లను కుల్చినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటు న్నారన్నారు. ప్రతి ఒక బీఆర్ఎస్ కార్యకర్త సైనికుడి వలె పనిచేసి మళ్లీ బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ ఒకటేనని, దీన్ని తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు. కేంద్రం నుండి నిధులు తీసుకురాని సీఎం రేవంత్ రెడ్డి దద్దమ్మ అన్నారు. పొద్దున్నే లేస్తే కేసీఆర్‌ను తిట్టడమే తప్ప వేరే పని లేదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. మన మంతా కేసీఆర్ తయారు చేసిన సైనికులం కాబట్టి వచ్చే ఎన్నికల్లో సైనికుల వలె పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, చింతల వెంకటేశ్ రెడ్డి, బిల్య నాయక్, కిషన్ నాయక్, రమేశ్ నాయక్, సర్వయ్య, టీవీఎన్ రెడ్డి, రవి కుమార్, ఆంజనేయులు, శంకర్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, వెంకట్ రెడ్డి, వల్లభ్ రెడ్డి, వెంకటేశ్ రావు, రూప్లా నాయక్, మధు, మురళి, అంజి గౌడ్, రవి, శివ, చిరంజీవి, గోపాల్, మోహన్, లోక్య నాయక్, రాజు పాల్గొన్నారు.



## మహేశ్వరంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు..


**నూతన యాప్ ద్వారా పారదర్శకంగా విక్రయాలు**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని ఏ ఆర్ ఎస్ కే మరియు శ్రీ పద్మావతి ఫెర్టిలైజర్స్ ఎరువుల విక్రయ కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. శైలజ, సహాయ వ్యవసాయ సంచాలకురాలు కె. పద్మజ, వ్యవసాయ అధికారి హరినాథ్, మహేశ్వరం మండల వ్యవసాయ అధికారి డి. నాగమణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్స్ (ఎఫ్ ఎఫ్ ఎస్) యాప్ అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎరువుల విక్రయ విధానాన్ని సమగ్రంగా సమీక్షించారు. ఎరువుల దుకాణాలకు వచ్చిన రైతులతో అధికారులు ప్రత్యక్షంగా మాట్లాడి ఈ నూతన యాప్ వినియోగంపై వారికి అవగాహన కల్పించారు.ఈ నూతన యాప్ ద్వారా ఎరువుల నిల్వలు, విక్రయాల పర్యవేక్షణ మరింత పారదర్శకంగా జరుగుతుందని, తద్వారా రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని అధికారులు వివరించారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తమ వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారులకు మరియు ఎరువుల డీలర్లకు పూర్తి సహకారం అందించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. శైలజ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ నూతన ఎరువుల విక్రయాల యాప్ రైతులకు మెరుగైన సేవలు అందించడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఎరువుల పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సమర్థతను పెంపొందించేందుకు ఇది ఎంతగానో దోహద పడుతుందని ఆమె స్పష్టం చేశారు. అదేవిధంగా, వ్యాపారులు ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సంబంధిత అధికారులను మరియు డీలర్లను ఆదేశించారు.

## మచ్చుపేట గ్రామానికి వెంటనే పంచాయతీ కార్యదర్శిని నియమించాలి

**అధికారులకు విజ్ఞప్తి చేసిన ఉప సర్పంచ్ దొంతుల రాకేష్**




**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 16:**

ముత్తారం మండల పరిధిలోని మచ్చుపేట గ్రామానికి వెంటనే పంచాయతీ కార్యదర్శిని నియమించాలని గ్రామ ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ సంబంధిత అధికారులను కోరారు.జూన్ 6న నిర్వహించిన గ్రామసభకు గత కొన్ని నెలలుగా మచ్చుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్ బాబు హాజరు కాలేదని తెలిపారు. గ్రామసభలో పాల్గొన్న ఉప సర్పంచ్ దొంతుల రాకేష్, కార్యదర్శి గైర్హాజరుపై ఎంపీడీవో సురేష్‌ను ప్రశ్నించగా, గ్రామ సర్పంచ్ నుంచి కార్యదర్శిపై కొన్ని అభ్యంతరాలు వచ్చినట్లు ఎంపీడీవో తెలిపినట్లు పేర్కొన్నారు.జూన్ 7 నుంచి లక్ష్మణ్ బాబు ముత్తారం ఎంపీడీవో కార్యాలయానికి హాజరవుతున్నప్పటికీ, మచ్చుపేట గ్రామ పంచాయతీలో విధులు నిర్వహించడం లేదని గ్రామస్థులు చెబుతున్నట్లు తెలిపారు.దీంతో ప్రస్తుతం గ్రామ పంచాయతీకి కార్యదర్శి లేకపోవడం వల్ల ఇంటి నిర్మాణ అనుమతులు, కొత్త పింఛన్ దరఖాస్తులు, విద్యుత్ మీటర్ల కోసం దరఖాస్తులు, ఇతర ప్రభుత్వ సేవలకు సంబంధించిన పనులు నిలిచిపోయి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉప సర్పంచ్ తెలిపారు.గ్రామ ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మచ్చుపేట గ్రామానికి శాశ్వత పంచాయతీ కార్యదర్శిని నియమించి, ప్రజలకు ప్రభుత్వ సేవలు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ విజ్ఞప్తి చేశారు.

## 19 వేల పోలీసు ఉద్యోగాల భర్తీ ఎప్పుడు?

**కొత్త డీజీపీ ప్రకటనపై ప్రభుత్వాన్ని నిలదీసిన హరీశ్ రావు**

పోలీసు శాఖలో 19 వేల ఖాళీలు ఉన్నాయని కొత్త డీజీపీ సీవీ ఆనంద్ ప్రకటించిన నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ఆ పోస్టులన్నింటినీ ఎందుకు భర్తీ చేయడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం 5 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ ఇస్తామని చెప్పడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. డీజీపీ చెప్పినట్లు 19 వేల ఖాళీలు ఉన్నప్పుడు, ఆ పోస్టులన్నింటికీ ఎందుకు నోటిఫికేషన్ ఇవ్వరు? నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు ఇవ్వరా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం కేసీఆర్ 17 వేల ఖాళీలు ఉంటే, వాటన్నింటికీ ఒకేసారి నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేశారని హరీశ్ రావు గుర్తు చేశారు. మరి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 5 వేల ఉద్యోగాలనే ఎందుకు భర్తీ చేస్తోందని ప్రశ్నించారు. 19 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీ, దిల్ సుఖ్ నగర్ ప్రాంతాల్లో నిరుద్యోగ యువత రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నా.. సీఎం రేవంత్ రెడ్డికి కనీసం చీమ కుట్టినట్లు కూడా లేదని ఆయన మండిపడ్డారు.నిరుద్యోగుల పట్ల ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని హరీశ్ రావు ఎండగట్టారు. ఎన్నికల ముందు నిరుద్యోగులకు పరీక్షల ఫీజు పూర్తిగా ఉచితం అని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి, తీరా అధికారంలోకి వచ్చాక రూ.400 ఉన్న ఫీజును రూ.800లకు పెంచారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు చూస్తుంటే "ఎన్నికల ముందు ఫ్రీ.. ఎన్నికల తర్వాత డబుల్" అన్నట్లుగా తయారైందని హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నిరుద్యోగుల పట్ల మొండి వైఖరి వీడి, ఖాళీగా ఉన్న 19 వేల పోలీసు ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్లు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## జిల్లా వెనుకబడిన తరగతుల వసతి గృహాలకు సరుకుల సరఫరా కోసం టెండర్ల ఆహ్వానం

రంగారెడ్డి జిల్లా పరిధిలోని వివిధ మండలాల్లో ఉన్న 39 ప్రభుత్వ వెనుకబడిన తరగతుల వసతి గృహాలకు 2026-27 విద్యా సంవత్సరానికి గాను సరుకులు సరఫరా చేయడానికి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయం మూసివున్న టెండర్లను ఆహ్వానించింది. కిరాణా మరియు సాధారణ వస్తువులు, కోడి గుడ్లు, చర్మం లేని కోడి మాంసం మరియు మేక మాంసం, కూరగాయలు, పండ్లు, పాలు తదితర వస్తువుల సరఫరా కోసం విడివిడిగా ఈ టెండర్లను కోరుతున్నారు.?ఆసక్తి గల వారు టెండర్ పత్రాల కొనుగోలు కోసం రూ. 3000, మరియు ధరావతు కింద రూ. 1,00,000 లను "ఉప సంచాలకులు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయం, రంగారెడ్డి జిల్లా" పేరు మీద బ్యాంకు డ్రాఫ్ట్ తీసి చెల్లించి టెండర్ పత్రాలను పొందవచ్చు. ఈ దరఖాస్తులను జూన్ 17, 2026 నుండి జూన్ 23, 2026 మధ్యాహ్నం 3:00 గంటల వరకు కార్యాలయ పనివేళల్లో పొందవచ్చు. నింపిన టెండర్లను సమర్పించడానికి జూన్ 23, 2026 సాయంత్రం 4:00 గంటలను ఆఖరు తేదీగా అధికారులు నిర్ణయించారు. ?సమర్పించిన టెండర్లను జూన్ 25, 2026 ఉదయం 11:00 గంటలకు జిల్లా అదనపు కలెక్టర్ మరియు జిల్లా కొనుగోలు కమిటీ అధ్యక్షుల కార్యాలయంలో తెరుస్తారు. టెండర్‌లో పాల్గొనే వ్యాపారులు ఆ రోజున జరిగే సమావేశానికి తప్పనిసరిగా సరుకుల నమూనాలు తీసుకుని హాజరు కావాలి. వస్తువుల ధరలను రవాణా ఛార్జీలు, ప్యాకింగ్ మరియు పన్నులన్నీ కలుపుకునే నమోదు చేయాలని అధికారులు సూచించారు. కాగా, ఈ టెండర్లను ఎటువంటి కారణం తెలుపకుండా వాయిదా వేయడానికి లేదా పూర్తిగా రద్దు చేయడానికి అధికారులకు పూర్తి అధికారం ఉంటుందని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మరియు జిల్లా కొనుగోలు కమిటీ అధ్యక్షులు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# బెల్లంపల్లి రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్





పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 16

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మంగళవారం బెల్లంపల్లి రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సర్కిల్ పరిధిలో నమోదైన పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, నిందితుల అరెస్టులకు సంబంధించిన వివరాలను రూరల్ సీఐ హనుక్‌ను అడిగి తెలుసుకున్నారు. రోజువారీగా నమోదవుతున్న ఫిర్యాదులు, కేసుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్ కేసుల సత్వర పరిష్కారంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రేవ్ కేసుల్లో జాప్యం లేకుండా నిందితులను త్వరితగతిన అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరచాలని, విచారణలో భౌతిక సాక్ష్యాలతో పాటు సాంకేతిక ఆధారాలను సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు. నేరాల నియంత్రణ, దొంగతనాల నివారణ కోసం అనుమానాస్పద వ్యక్తులపై తనిఖీలు నిర్వహించాలని, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు పటిష్టమైన పెట్రోలింగ్ చేపట్టాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, నేరాల నియంత్రణకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలను చైతన్యపరచడంతో పాటు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలు అందజేసే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడికి భద్రత, భరోసా కల్పించేలా పోలీసు వ్యవస్థ పనిచేయాలని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్-100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీసు అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, బెల్లంపల్లి రూరల్ సీఐ హనుక్, ఎస్‌ఐలు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి సుందరం ఫౌండేషన్ చేయూత



పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 16

కమాన్‌పూర్ మండలం నాగారం గ్రామపంచాయతీ పరిధికి చెందిన గుర్రం రమేష్ (40) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబానికి సుందరం ఫౌండేషన్ ఆర్థిక, నిత్యావసర సహాయాన్ని అందించింది. ఈ విషయం తెలుసుకున్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పొనగంటి కుమార్ చేతుల మీదుగా కుటుంబానికి 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, రూ.3,000 నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గతంలో కూడా ఇదే కుటుంబానికి ఫౌండేషన్ తరఫున సహాయం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బోనాల వెంకటస్వామి మాట్లాడుతూ గుర్రం రమేష్ అకాల మరణం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా బాధిత కుటుంబానికి సుందరం ఫౌండేషన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొనగంటి కుమార్, ఫౌండేషన్ సభ్యులు దండె తిరుపతి, కమాన్‌పూర్ మండల ఉప సర్పంచుల సంఘ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్, వార్డు సభ్యుడు గడ్డి సతీష్, మాజీ సర్పంచ్ సాగి శ్రీధర్ రావు, ఆది వరాహ టెంపుల్ డైరెక్టర్ సాగి శ్రీనివాసరావు, నాగారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు యాదగిరి రాజయ్య, గ్రామస్థులు సాగి ఉపేందర్ రావు, నల్గొండ పద్మ, నడిగట్టు సురేష్, నల్గొండ శంకర్, గుమ్మడి వెంకన్న, బుట్టి గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దయ్య--చిన్నయ్య పట్నం జాతర ఏర్పాట్లను పరిశీలించిన బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష



పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 16

కాపులపల్లి గ్రామంలో నిర్వహించనున్న పెద్దయ్య--చిన్నయ్య పట్నం జాతర ఏర్పాట్లను బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం విరాళాన్ని అందజేసి, జాతర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. జాతర ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని దాసరి ఉష తెలిపారు. గ్రామస్తులు ఐక్యంగా జాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాపులపల్లి ఉపసర్పంచ్ గాజుల ప్రవీణ్ కుమార్, వార్డు సభ్యులు నాంపల్లి కవిత, సంపత్, రమాదేవి, సుకన్య, సుజాత, కన్నం శ్రవణ్, మెరుగు సాగర్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి నేడు కమాన్‌పూర్‌లో లోకల్ కోర్టు

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 16

కమాన్‌పూర్ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో మంగళవారం విద్యుత్ వినియోగదారుల కోసం లోకల్ కోర్టు నిర్వహిస్తున్నట్లు ఫోరం చైర్మన్ ఎన్.వి. వేణుగోపాల చారి తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల మార్పు, వోల్టేజ్ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థ విస్తరణ, లోపభూయిష్ట మీటర్ల మార్పు, నూతన విద్యుత్ సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, అధిక మొత్తంతో వచ్చిన విద్యుత్ బిల్లులు, కేటగిరీ మార్పు, సర్వీస్ రద్దు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను వినియోగదారులు వ్రాతపూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు. ఫిర్యాదులను ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు స్వీకరిస్తామని పేర్కొన్నారు. టీజీఎన్‌పీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్.వి. వేణుగోపాల చారి కోరారు.

## విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉత్తమ మార్కులు సాధించాలి: సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 16

విద్యార్థులు నిత్యం పాఠశాలకు హాజరై శ్రద్ధగా చదువుకుని ఉత్తమ మార్కులు సాధించాలని రొంపికుంట గ్రామ సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్ సూచించారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా మంగళవారం కమాన్‌పూర్ మండలం రొంపికుంట ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ముత్యం శ్యాంసుందర్ గౌడ్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని కల్పిస్తోందని, ప్రతి విద్యార్థి వాటిని సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పులిపాక మండల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## జగిత్యాల అభివృద్ధికి కృషి

-- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల ప్రతినిధి అర్జున్ మాచార్ జూన్ 16::

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ గారి ఆధ్వర్యంలో జరిగిన జగిత్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (++ఎ) అభివృద్ధి కమిటీ (ఎఖా) సమావేశంలో స్థానిక శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, నిరుపేద రోగులకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమన్నారు. జగిత్యాలలో రూ. 235 కోట్లతో నిర్మాణ దశలో ఉన్న 450 పడకల అత్యాధునిక నూతన ఆసుపత్రి భవన పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ఈ కొత్త ప్రాజెక్టుతో జగిత్యాల జిల్లా ఉత్తర తెలంగాణలోనే ఒక పెద్ద హెల్త్‌కేర్ హబ్‌గా మారుతుందని, నిరుపేద సర్వసాధారణ మరియు మౌలిక వసతులు మెరుగుపడాలని కలెక్టర్ గారు, వైద్య అధికారులతో కలిసి సుదీర్ఘంగా చర్చించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఆసుపత్రిని ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కోర్టు ఎమ్మెల్యే డా. సంజయ్, మున్సిపల్ ఛైర్ పర్సన్ సమిండ వాణి శ్రీనివాస్, ఐవీసూ డా. సుజాత, ఎఖా సభ్యులు టీవీ సుబ్బారం శ్రీనివాస్, సూపరింటెండెంట్ డా. కృష్ణ మూర్తి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. సునీల్, =మీా డా. రామకృష్ణ, =ఉదీ జుజు శ్రీనివాస్, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మంచిర్యాల నూతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ఘన సన్మానం

అర్జున్ సమాచారం జూన్ 16 మంచిర్యాల:ప్రతిని.

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్‌ను మంగళవారం తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు అత్యంత ఖరీదైన హైడ్రాక్సీ యూరియా, పెంటెడ్ సోడా మెంట్ మందులను ప్రత్యేకంగా తెప్పించి ఉచితంగా అందించడంలో కీలక పాత్ర పోషించిన అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్‌ను కూడా సొసైటీ సభ్యులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధి కాసర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల సమస్యలను నూతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. బాధితుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. అలాగే వారికి ఎంతో ఉపయోగకరమైన పెంటెడ్ సోడా మెంట్ మాత్రలను నిరంతరాయంగా అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ తలసేమియా వ్యాధిగ్రస్తులకు జిల్లా వైద్య శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధితులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని, వైద్య సంబంధిత సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తలసేమియా వెల్ఫేర్ సొసైటీ నిర్వహణ కార్యదర్శి బొజ్జా వెంకటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బండ అవినాష్, సంయుక్త కార్యదర్శి రత్నం తిరుపతి, ప్రతినిధులు దుర్గం ప్రవీణ్ కుమార్, దుర్గం ప్రవీణ్, గాండ్ల స్వాతి పాల్గొన్నారు.




## సమాచార హక్కు అమలుపై కమిషన్ ప్రత్యేక దృష్టి

### జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో స్వయంగా ఆర్టీఐ కేసుల విచారణలు

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 16:



తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు (ఆర్టీఐ) కమిషన్ అధికారులు జిల్లాల వారీగా పెండింగ్‌లో ఉన్న ఆర్టీఐ కేసుల విచారణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో మంగళవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కమిషన్ అధికారులు స్వయంగా హాజరై పెండింగ్‌లో ఉన్న ఆర్టీఐ కేసులను పరిశీలించి విచారణ చేపట్టారు. సమాచార హక్కు చట్టం అమలుపై సమీక్ష నిర్వహించిన అధికారులు, ప్రజలకు సకాలంలో సమాచారం అందుతున్నదా లేదా అనే అంశాలను పరిశీలించినట్లు తెలిసింది. అలాగే ఆర్టీఐ దరఖాస్తులకు జాప్యంగా సమాధానాలు ఇవ్వడం, అసంపూర్ణ సమాచారం అందించడం, నిబంధనల ఉల్లంఘన వంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులను ప్రశ్నించినట్లు సమాచారం. రేపు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కూడా రాష్ట్ర సమాచార కమిషన్ అధికారులు ప్రత్యక్షంగా హాజరై ఆర్టీఐ కేసుల విచారణ నిర్వహించనున్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులు, అప్పీలు, సమాచారం నిరాకరణకు సంబంధించిన అంశాలను పరిశీలించనున్నట్లు తెలిసింది. ప్రజలకు సమాచార హక్కు చట్టం ద్వారా పారదర్శక పాలన అందించాలనే లక్ష్యంతో కమిషన్ అధికారులు నేరుగా జిల్లాలకు వచ్చి విచారణలు నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ చర్యతో ఆర్టీఐ చట్టం అమలులో మరింత జవాబుదారీతనం పెరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## సమాచార హక్కు అమలుపై కమిషన్ ప్రత్యేక దృష్టి

అర్జున్ సమాచారం జూన్ 16 మంచిర్యాల:ప్రతిని.

జిల్లాల్లోనే ఆర్టీఐ కేసుల విచారణలు నిర్వహిస్తున్న రాష్ట్ర సమాచార కమిషన్

పెద్దపల్లి, జూన్ 16: సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన అమలుకు తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కమిషన్ అధికారులు హైదరాబాద్‌కే పరిమితం కాకుండా జిల్లాలకు వెళ్లి నేరుగా ఆర్టీఐ కేసులపై విచారణలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర సమాచార కమిషన్ అధికారులు ప్రత్యక్షంగా హాజరై పెండింగ్‌లో ఉన్న ఆర్టీఐ ఫిర్యాదులు, అప్పీలు, ఇతర కేసులను పరిశీలించి విచారణ చేపట్టారు. వివిధ ప్రభుత్వ శాఖల నుంచి సమాచార హక్కు దరఖాస్తులకు సకాలంలో సమాధానాలు అందుతున్నాయా లేదా అనే అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఆర్టీఐ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం, అసంపూర్ణ సమాచారం అందించడం, చట్ట నిబంధనల ఉల్లంఘన వంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులను వివరణ కోరినట్లు తెలిసింది. ప్రజలకు సమాచార హక్కు చట్టం ద్వారా కల్పించిన హక్కులు సమర్థవంతంగా అమలవుతున్నాయా అనే విషయాన్ని కూడా అధికారులు పరిశీలించారు. ఇదే తరహాలో బుధవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర సమాచార కమిషన్ అధికారులు ఆర్టీఐ కేసులపై విచారణలు నిర్వహించనున్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులు, అప్పీలు, సమాచారం నిరాకరణకు సంబంధించిన అంశాలను పరిశీలించనున్నట్లు సమాచారం. ప్రజలకు పారదర్శక పాలన అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర సమాచార కమిషన్ అధికారులు జిల్లాలకు వచ్చి నేరుగా విచారణలు నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ చర్యతో సమాచార హక్కు చట్టం అమలుపై ప్రభుత్వ శాఖల్లో మరింత బాధ్యత, జవాబుదారీతనం పెరిగే అవకాశం ఉందని సామాజిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రజల సమాచార హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్ర సమాచార కమిషన్ చేపడుతున్న ఈ చర్యలు అభినందనీయమని పలువురు సామాజిక కార్యకర్తలు పేర్కొన్నారు.

PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
సినిమా
CINEMA



# 'పెళ్లి కొడుకు కోసం వెయిటింగ్'..


తెలుగు బుల్లితెరపై అత్యంత ప్రజాదరణ పొందిన యాంకర్లలో శ్రీముఖి ఒకరు. తన చురుకైన మాటలతో, ఎనర్జీతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ టెలివిజన్ రంగంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఒకవైపు వరుస టీవీ షోలతో బిజీగా ఉంటూనే, మరోవైపు సినిమాల్లో కూడా కీలక పాత్రలు పోషిస్తూ తనదైన ముద్ర వేస్తున్నారు. ఇటీవల కాలంలో శ్రీముఖి ఎక్కడ కనిపించినా ఆమె పెళ్లి గురించే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. 33 ఏళ్ల వయసులో ఉన్న శ్రీముఖి పెళ్లి ఎప్పుడు చేసుకుంటారనే ఆసక్తి అభిమానుల్లో కూడా ఎక్కువగానే ఉంది. ఈ నేపథ్యంలో తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' సినిమాలో శ్రీముఖి కీలక పాత్ర పోషించారు. నందినీ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా విడుదలకు ముందు నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న శ్రీముఖి, తన వ్యక్తిగత జీవితంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. స్టేజ్‌పై మాట్లాడిన శ్రీముఖి సరదాగా మాట్లాడుతూ, ఈ సినిమా ప్రారంభమైన సమయంలో సమంత పెళ్లి అయింది. ఇప్పుడు ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా పెద్ద బ్లాక్‌బస్టర్ హిట్ అయిన తర్వాత నా పెళ్లి కూడా జరగాలని కోరుకుంటున్నాను అని అన్నారు.



# ఆద్యంతం నవ్వించే 'సూపర్ సుబ్బు'

కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పిస్తూ వినోదాత్మక కథాంశంతో తెరకెక్కిన వెబ్‌సిరీస్ 'సూపర్ సుబ్బు'. సందీప్‌కిషన్, మిథిలా పాల్కర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సిరీస్ జూలై 2 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా సోమవారం ఓ వీడియోను విడుదల చేశారు. 'ఓ అమాయక యువకుడు..అత్యంత సంప్రదాయ గ్రామం..అసాధ్యమైన ఓ ఉద్యోగం' అనే క్యాప్షన్‌తో రిలీజ్ చేసిన ఈ వీడియో గ్లింప్స్ ఆద్యంతం వినోదాత్మకంగా సాగింది.సుబ్రహ్మణ్యం అలియాస్ సుబ్బు అనే యువకుడు ప్రజల్లో కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో మాకిపూర్ అనే గ్రామంలోకి అడుగుపెడతాడు. అక్కడ అతనికి అనుకోని వింత పరిస్థితులు ఎదురవుతాయి. ఈ క్రమంలో అతను తన ప్రేమ, కుటుంబం, కెరీర్‌ను పణంగా పెట్టాల్సివస్తుంది. ఈ నేపథ్యంలో అతను తీసుకున్న నిర్ణయమేమిటన్నది ఈ కథలో ఆసక్తికరమని ఈ సిరీస్ క్రియేటర్, దర్శకుడు మల్లిక్‌రామ్ తెలిపారు. బ్రహ్మానందం, మురళీశర్మ, సంపూర్ణేష్‌బాబు ఈ సిరీస్‌లో కీలక పాత్రల్ని పోషించారు.





# రవితేజ పాంచ్ పటాకా

హిట్లు, ఫ్లాపుల గురించి పట్టించుకోకుండా వరుసపెట్టి సినిమాలు చేసుకుంటూ వెళ్తుంటారు అగ్ర హీరో రవితేజ. ఈ క్రమంలోనే 'ధమాకా' లాంటి భారీ విజయాలు ఆయన ఖాతాలో పడుతుంటాయి. నిజానికి 'ధమాకా' తర్వాత ఆయనకు సరైన విజయం లేదు. అయినా ఆయన డైరీ మాత్రం ఎప్పుడూ ఫుల్‌గానే ఉంటుంది. ప్రస్తుతం 'ఇరుముడి' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. తండ్రీ,కూతుళ్ల అనుబంధమే ప్రధాన ఇతివృత్తంగా రూపొందుతున్న ఈ చిత్రానికి శివ నిర్వాణ దర్శకుడు. త్వరలోనే సినిమా విడుదల కానున్నది.దీని తర్వాత దిల్ రాజు సంస్థలో ఓ సినిమా చేయబోతున్నారు రవితేజ. ఓ కొత్త దర్శకుడు ఈ సినిమా ద్వారా దర్శకుడిగా పరిచయం కానున్నాడట. ఇక దర్శకుడు వివేక్ ఆత్రేయ కూడా లైన్లోనే ఉన్నాడు. వీరిద్దరి కాంబినేషన్లో కూడా సినిమా ఉంటుందని తెలుస్తున్నది. ఇక రవితేజ కోసం తమిళ దర్శకుడు హరి ఓ కథ సిద్ధం చేశారట. మాస్ అంశాలతో కూడిన కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉంటుందని టాక్ వినిపిస్తున్నది. దర్శకుడు మారుతీ సైతం ఇటీవలే రవితేజకు ఓ కథ వినిపించారట. మొత్తానికి రవితేజ లైనప్ మాత్రం చాలా స్ట్రాంగ్‌గానే ఉంది. అయితే.. వీటికి చెందిన అధికారిక ప్రకటనలు మాత్రం రావాల్సివుంది.



# 12 ఏండ్ల తర్వాత..

ప్రస్తుతం సినిమాలకంటే రాజకీయపరమైన కారణాలతోనే అగ్ర కథానాయిక త్రిష వార్తల్లో నిలుస్తున్నది. తమిళనాడు సీఎం విజయ్ సన్నిహితురాలిగా చలామణి అవుతూ అక్కడి రాజకీయ వర్గాల్లో కూడా ప్రత్యేకతను చాటుకుంటున్నది. ఇదిలావుండగా త్రిష నటించిన ఓ తమిళ సినిమా 12 ఏండ్ల తర్వాత విడుదలకు సిద్ధమవుతుండటం విశేషం. వివరాల్లోకి వెళితే.. అరవింద్‌స్వామితో త్రిష నటించిన 'శతురంగ వట్టై-2' 2014లో చిత్రీకరణ పూర్తిచేసుకుంది. అయితే ఆర్థిక సమస్యల కారణంగా సినిమా విడుదలకు నోచుకోలేదు.ఈ క్రైమ్ థ్రిల్లర్ మూవీకి ఆర్‌వీ నిర్మల్‌కుమార్ దర్శకుడు. హెచ్ వినోద్ కథనందించారు. త్రిష దక్షిణాదిలో అగ్ర కథానాయికగా దూసుపోతున్న రోజుల్లో చేసిన సినిమా కావడంతో ఇప్పటికీ ఆమె అభిమానులు రిలీజ్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారని తెలిసింది. ప్రస్తుతం తమిళనాట త్రిషకు ఉన్న ఫాలోయింగ్ దృష్ట్యా కమర్షియల్‌గా వర్కవుట్ అవుతుందని నిర్మాతలు ధీమాతో ఉన్నారట. త్వరలో ఈ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తారని సమాచారం.



# మీ అభిమానం వెలకట్టలేనిది

'మూడేళ్లయింది నేను సినిమాలు చేసి. అయినా మీ నుంచి అదే ప్రేమ. వెలకట్టలేని అభిమానం ఇది. సినిమా చాలా బాగా వచ్చింది. నిర్మాతకు ఎంత స్ట్రెస్ ఉంటుందో ఈ సినిమా ద్వారా తెలిసింది. నిద్రను కూడా దూరం చేసుకొని అంతా ఈ సినిమాకు పనిచేశారు. వారివల్లే ఈ పాత్రను సమర్థవంతంగా పోషించగలిగాను. టెక్నికల్‌గా అన్ని విధాలా సినిమా బావుంటుంది. ఇందులో అద్భుతమైన యాక్షన్ సీక్వెన్స్ ఉంటాయి. పాటలు బావుంటాయి. కచ్చితంగా ఈ బంగారం అందరికీ నచ్చుతుంది' అని అగ్ర నటి సమంత అన్నారు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తూ, రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరుతో కలిసి నిర్మించిన యాక్షన్ ఫ్యామిలీ డ్రామా 'మా ఇంటి బంగారం'.నందినీరెడ్డి దర్శకత్వం వహించిన ఈచిత్రం ఈ నెల 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో సమంత మాట్లాడారు. డైరెక్టర్ నందినీరెడ్డి మాట్లాడుతూ 'నా లైఫ్‌లో ఇంతకష్టపడ్డ సినిమా లేదు. టీమ్ వల్లే ఇంత త్వరగా సినిమా చేయగలిగాను. ఈ నెల 19న థియేటర్లలో సమంత విశ్వరూపం చూస్తారు' అని నమ్మకంగా చెప్పారు. ఇంకా సంగీత విధ్వాంసురాలు శోభారాజ్, డి.సురేశ్‌బాబు, రాజ్ నిడుమోరు, డీకే, దేవకట్టా, స్వప్నదత్, వై.రవిశంకర్, శ్రీముఖి, చిన్మయి, రాహుల్ రవీంద్రన్, శ్రీలక్ష్మిలతోపాటు చిత్రబృందమంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఆరేపల్లి ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ:



భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచార్, జూన్ 16

భీమారం మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామంలో నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన మండల్ ప్రైమరీ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సర్పంచ్ ఆకుదారి వీరయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సర్పంచ్ మాట్లాడుతూ మన ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన టీచర్లు ఉన్నారు. గ్రామములోని పిల్లలందరూ ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ స్కూల్ లోనే చేరి చదువుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రజిత , వినీత , పంచాయతీ సెక్రటరీ దేవేందర్ రెడ్డి తో పాటు వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# రుణ బకాయిల సెటిల్మెంట్‌కు సువర్ణావకాశం -- ఎస్‌బీఐ భీమారం శాఖ




భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచార్, జూన్ 16

భీమారం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) భీమారం శాఖలో గతంలో రుణాలు తీసుకుని చెల్లించని మొండి బకాయిదారులు ఈ నెల 20వ తేదీ శనివారం నిర్వహించనున్న నేషనల్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని రుణ విముక్తులు కావాలని శాఖ కార్యనిర్వహణ అధికారి జి. సుబ్బారెడ్డి తెలిపారు. నేషనల్ లోక్ అదాలత్ ద్వారా తమ బకాయిలను సెటిల్ చేసుకోవాలనుకునే ఖాతాదారులు ఈ నెల 19వ తేదీలోపు బ్యాంకును సంప్రదించి, 20వ తేదీ శనివారం చెన్నూరు కోర్టులో హాజరుకావాలని ఆయన సూచించారు. వన్ టైమ్ సెటిల్మెంట్ (ఓటీఎస్) సదుపాయం ద్వారా అర్హులైన మొండి బకాయిదారులు తమ రుణాలను పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. పూర్తి వివరాల కోసం నేరుగా భీమారం ఎస్‌బీఐ శాఖను సంప్రదించాలని కోరారు. రైతులు బ్యాంకుల ద్వారా అందించే రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని తమ కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని జి. సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు.

# వేధింపులు సహించవద్దు.. షీ టీమ్స్‌ను ఆశ్రయించండి: ఉపాధి కూలీలకు పోలీసుల సూచన

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 16

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ భాస్కర్ పర్యవేక్షణలో కాసిపేట మండలంలోని కాసిపేట గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళల భద్రత కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, ఈవ్‌టీజింగ్ నివారణ, సైబర్ నేరాలపై అప్రమత్తత, ట్రాఫిక్ నిబంధనలు, టీ-సేఫ్ (ర-ఝుటవ) యాప్ వినియోగం, షీ టీమ్స్ సేవల గురించి వివరించారు. మహిళలు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-100, రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల జిల్లా షీ టీమ్ నంబర్ 8712659385లకు సమాచారం అందించాలని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన షీ టీమ్స్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షీ టీమ్ సిబ్బంది, కానిస్టేబుళ్లు సతీష్, జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్‌తో పాటు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం

అర్జున్ సమాచారం జూన్ 16 మంచిర్యాల:ప్రతిని.

మంచిర్యాల, జూన్ 16: సింగరేణి విశ్రాంత ఉద్యోగులు, బొగ్గు గని పెన్షనర్లకు రూ.30 లక్షల వరకు ప్రమాద బీమా, సహజ మరణానికి రూ.10 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, సింగరేణి సంస్థ అధ్యక్షుడు--నిర్వహణాధికారి జ్యోతి బుద్ధ ప్రకాష్ తదితరుల చిత్రపటాలకు మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నిరంతర పోరాట ఫలితంగానే 130 సంవత్సరాల సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యల్ప పెన్షన్ పొందుతున్న 70 సంవత్సరాల లోపు విశ్రాంత ఉద్యోగులకు రూ.30 లక్షల ప్రమాద బీమా, సహజ మరణానికి రూ.10 లక్షల వరకు బీమా సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. విశ్రాంత ఉద్యోగి ప్రమాదవశాత్తు మరణించిన సందర్భంలో వారి కుటుంబాలకు ఈ బీమా పథకం ఆర్థిక భరోసా, అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ





పాలాభిషేక కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా విశ్రాంత ఉద్యోగులకు బీమా సౌకర్యం కల్పించడంలో సహకరిస్తున్న భారతీయ స్టేట్ బ్యాంకు, యూనియన్ బ్యాంకు మరియు ఇతర బ్యాంకుల యాజమాన్యాలకు సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పుదారి నర్సయ్య, ఉపాధ్యక్షులు గంగయ్య, పుప్పిరెడ్డి రాంరెడ్డి, మేడ రాజలింగు, బూర్ల జ్ఞాని, నిర్వహణ కార్యదర్శి కాటం లక్ష్మణ్, అవదూత శంకరయ్య, సలహాదారులు సత్యనారాయణరావు, అంజన్న, దేవులపల్లి రామస్వామి, గజెల్లి సుదర్శన్, నాయకులు ఎండీ హుస్సేన్, ఎం.ఎస్. అలీ బేగ్, గురువయ్య, సంగెం రాంచందర్, కొత్తపల్లి రాంబ్రహ్మం, పి. రాజు, మామిడిపల్లి అంజయ్య పాల్గొన్నారు.

# డ్రాగ్‌లైన్ దొంగతనం కేసులో కాంట్రాక్టర్‌కు అన్యాయం?


కాంట్రాక్ట్ ముగిసిన తర్వాత ఘటన.. రూ.16 లక్షల రికవరీపై వివాదం

భద్రతా వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకే కాంట్రాక్టర్‌పై చర్యలంటూ ఆరోపణ

ఎఫ్ఐఆర్‌లో రూ.1 లక్ష.. రికవరీ మాత్రం రూ.16 లక్షలు

డ్రాగ్‌లైన్ దొంగతనం కేసులో అమాయక కాంట్రాక్టర్‌ను బలిపశువుగా చేస్తున్నారని ఆరోపణ

డ్రాగ్‌లైన్ స్క్రాప్ చోరీ కేసులో నిష్పక్షపాత విచారణ కోరిన



బాధితుడు

పెద్దపల్లి ప్రతినిధి అర్జున్ సమాచారం జూన్ 16;

సింగరేణి ఆర్జీ 3 ఏరియా సెక్యూరిటీ అధికారుల నిర్లక్ష్యం వల్ల జరిగిన డ్రాగ్‌లైన్ స్క్రాప్ దొంగతనం కేసులో అమాయక కాంట్రాక్టర్‌పై నష్టపరిహారం మోపే ప్రయత్నం జరుగుతోందని బాధిత కాంట్రాక్టర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో సింగరేణి సీఎండీ, విజిలెన్స్ అధికారులు జోక్యం చేసుకుని నిష్పక్షపాత విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరారు. మంగళవారం మీడియా సమావేశంలో బాధిత కాంట్రాక్టర్ తెలిపిన వివరాల ప్రకారం, శ్రీజ ఇన్ఫ్రా సెక్యూరిటీ కాంట్రాక్ట్ 02-03-2023న ప్రారంభమై 15-04-2026న ముగిసింది. కాంట్రాక్ట్ ముగిసినట్లు ఏరియా సెక్యూరిటీ కార్యాలయం అధికారికంగా లేఖ కూడా జారీ చేసింది. అయితే కాంట్రాక్ట్ ముగిసిన ఆరు రోజుల తర్వాత, అంటే 21-04-2026న జరిగిన డ్రాగ్‌లైన్ స్క్రాప్ దొంగతనానికి తనను బాధ్యుడిగా చూపిస్తూ రూ.16 లక్షల నష్టం భరించాలని లేఖ పంపడం పూర్తిగా అన్యాయమని పేర్కొన్నారు. దొంగతనం కేసులో పేర్లు వచ్చిన సెక్యూరిటీ గార్డులు శ్రీజ ఇన్ఫ్రా నియమించుకున్న సిబ్బంది కాదని, వారు గత ఆరు సంవత్సరాలుగా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్న వారేనని తెలిపారు. సంఘటన జరిగిన సమయంలో మరో కాంట్రాక్టర్ పరిధిలో భద్రతా బాధ్యతలు ఉన్నప్పటికీ తమపై కేసు మోపడం కక్షపూరిత చర్యగా కనిపిస్తోందన్నారు. పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో దొంగిలించబడిన స్క్రాప్ విలువ సుమారు రూ.1 లక్షగా పేర్కొన్నప్పటికీ, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మాత్రం ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా రూ.16 లక్షల రికవరీ విధించడం అనుమానాలకు తావిస్తోందన్నారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా తన వివరణ తీసుకోకుండా, ఎటువంటి విచారణ లేకుండానే భారీ మొత్తాన్ని రికవరీ చేయాలని నిర్ణయించడం వెనుక కక్షపూరిత ధోరణి కనిపిస్తోందని ఆరోపించారు. ఏరియా సెక్యూరిటీ అధికారుల భద్రతా వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఒక అమాయక కాంట్రాక్టర్‌ను బలిపశువుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సింగరేణి సీఎండీ, విజిలెన్స్ అధికారులు తక్షణమే స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపించాలని, నిజమైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, తనపై విధించిన రూ.16 లక్షల రికవరీ ఉత్తర్వులను రద్దు చేసి న్యాయం చేయాలని బాధిత కాంట్రాక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పుస్తకాలతో నాణ్యమైన విద్య అందుబాటులో ఉంది

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 16

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్‌తో పాటు నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని కమాన్‌పూర్ గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రంగు సత్యనారాయణ గౌడ్, మండల విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం కమాన్‌పూర్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కోసం అనేక సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, మధ్యాహ్న భోజనం వంటి పథకాల ద్వారా విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తోందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా కోఆర్డినేటర్ కవిత, వార్డు సభ్యురాలు మానస, ఉపాధ్యాయులు సతీష్, రేణుక, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పేరపల్లి ఆలయంలో విగ్రహాలను దర్శించుకున్న ఆదివరాహస్వామి దేవస్థాన చైర్మన్

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 16

కమాన్‌పూర్ మండలం పేరపల్లి గ్రామంలోని శివ పంచాయతన, నవగ్రహ, ఆంజనేయస్వామి సహిత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయాన్ని కమాన్‌పూర్ శ్రీ ఆదివరాహస్వామి దేవస్థాన చైర్మన్ ముస్త్యాల దామోదర్ మంగళవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ విశేషాలను తెలుసుకుని విగ్రహాలను దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన చైర్మన్ ముస్త్యాల దామోదర్‌కు పేరపల్లి గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్య శాలువాతో సన్మానం చేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తొడుపునూరి రమేష్, మర్క పరశురాములు, ఆలయ అర్చకులు శేషం కృష్ణమూర్తి తదితరులు పాల్గొని ఆలయ విశిష్టతను వివరించారు.



Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.